


# విశ్వం వాయిస్


అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 333 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 19 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-



# విషం చిమ్మడమే వైసీపీ సిద్ధాంతం

- పులివెందులలో కాలర్ ఎగరేసుకు తిరిగేలా చేశారు
- నాయకులు, కార్యకర్తలకు చంద్రబాబు అభినందన
- ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ భయాందోళనలు సృష్టిస్తున్నారు
- వాళ్ల తప్పుడు ప్రచారాల్ని తిప్పికొట్టాలని శ్రేణులకు పిలుపు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల్ని గెలిపించి కాలర్ ఎగరేసుకు తిరిగేలా, అధినాయకత్వం గర్వపడేలా చేశారని పార్టీ నాయకులు, కార్యకర్తల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. '30 ఏళ్ల తర్వాత ఓటు వేసే అవకాశం కల్పించినందుకు దండాలు', 'వివేకానం దరెడ్డి కుటుంబానికి న్యాయం చేయండి' అని రాసి స్థానికులు బ్యాలట్ బాక్సుల్లో వేశారంటేనే పులివెందులలో పరిస్థితుల్ని అర్థం చేసుకోవచ్చన్నారు. సామాజిక మాధ్యమాలు, సొంత మీడియా, అనుబంధ టీవీ ఛానళ్ల ద్వారా రాష్ట్రం మీద విషం చిమ్మడాన్నే వైకాపా వాళ్లు పనిగా పెట్టుకొన్నారని.. అదే వారి సిద్ధాంతమని దుయ్యబట్టారు. అమరావతి మునిగిపోయిందని, ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయని, ఊళ్లకు ఊళ్లే మునుగుతాయంటూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని కోసం పొన్నూరును ముంచేశారని, కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పని చేయడం లేదని, ప్రకాశం బ్యారేజ్‌కు ముప్పు పొంచి ఉందని తప్పుడు వార్తల్ని ప్రసారం చేశారని ధ్వజమెత్తారు. వీటిని ఖండించి ప్రజల్ని చైతన్యపరచకపోతే.. ఇవే నిజమని నమ్మే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మొదలు గ్రామస్థాయి కార్యకర్తల వరకు పార్టీ శ్రేణులతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు, 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ సంస్థాగత నిర్మాణం, కమిటీల నియామకం సహా పలు అంశాల్ని వారితో చర్చించారు. - మిగతా 2లో



# భారతీయులందరికీ స్ఫూర్తి

## వెన్ను తట్టి అభినందించిన మోదీ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

భారత అంతరిక్ష పరిశోధనలకు పెద్దపీట వేసే ప్రధాని మోదీ దేశ గగన్‌యాన్ కలలను సాకారంచేసే భారత వ్యోమగామి శుభాంశు శుక్లాను కలిసిన వేళ ఆనందంలో మునిగిపోయారు. రష్యా, అమెరికా మొదలు ఇస్రో, నాసా దాకా అన్ని రకాల వ్యోమగామి శిక్షణా వ్యయాలను భరించిన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రధాని మోదీని కలిసిన వేళ శుభాంశు శుక్లా సైతం ఒకింత ఉద్విగ్నానికి లోనయ్యారు. అంతరిక్షకేంద్రంలో తాను అనుభవించి, గడించిన అద్వితీయ అనుభూతిని, అనుభవాన్ని చిన్న పిల్లాడిలా ఎంతో ఉత్సాహంతో ప్రధాని మోదీకి పూసగుచ్చినట్లు వివరించారు. ఈ అపురూప ఘట్టానికి ఢిల్లీలోని లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని అధికార నివాసం వేదికైంది. జూన్ 25 నుంచి జూలై 15వ తేదీదాకా యాగ్జియం-4 మిషన్ తరపున అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో గడిపిన భారత మొట్టమొదటి వ్యోమగామిగా చరిత్ర లిఖించాక తొలిసారిగా శుభాంశు - మిగతా 5లో

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

## కేంద్ర మంత్రులకు లోకేశ్ అభ్యర్థన



- నిర్మల, నడ్డా, గడ్కరీ, పురీ, సొనోవాల్, జైశంకర్, వైష్ణవ్, పీయూష్‌లతో భేటీ
- యూరియా కొరత తీర్చండి.. కానూరు-బందరు రోడ్డు విస్తరించండి
- డేటా సిటీ స్థాపనకు చేయూతనివ్వండి.. బీపీసీఎల్ రిఫైనరీకి సహకరించండి
- దుగరాజపట్నం పోర్టు అభివృద్ధి చేయండి.. విదేశాల్లోని 35 లక్షల మంది ప్రవాసాంధ్రుల సంక్షేమానికి బీమా స్కీంలు విస్తరించండి
- ప్లాస్టిక్ పార్క్‌కు సహకరించండి.. విశాఖలో నైపర్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రులకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జేపీ నడ్డా.. ఉపరితల - మిగతా 2లో

# వణుకుతున్న ఉత్తరాంధ్ర

- 7 జిల్లాల్లో కుండపోత
- 24 గంటల వ్యవధిలో అల్లూరి జిల్లా పాడేరులో 16.1 సెం.మీ. వర్షం
- పొంగుతున్న వాగులు, వంకలు
- 1.83 లక్షల ఎకరాల్లో నీటమునిగిన పంటలు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఉత్తరాంధ్ర జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలోని 7 జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ఏలూరు జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో 7.3 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. పార్వతీపురం మన్యం జిల్లా గుళ్ల సీతారామపురంలో 6.6, శ్రీకాకుళం జిల్లా ఆమదా లవలసలో 6, అల్లూరి జిల్లా కొత్తూరులో 5.9 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది. అంతకుముందు ఆదివారం ఉదయం నుంచి సోమవారం - మిగతా 2లో




# సీఈసీపై అభిశంసన?

- తీర్మానానికి విపక్షాలు సిద్ధం.. త్వరలో నిర్ణయం!
- రాజ్యాంగ విధుల నిర్వహణలో ఈసీ పూర్తిగా విఫలమైందని ఆరోపణ
- ఎన్నికల కమిషన్ (ఈసీ) విఫలమైన దరిమిలా పోరాటాన్ని మరింత తీవ్రం చేయాల్సిన అవసరం ఉంది
- ఓట్ల చోరీపై పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు సీఈసీకి వ్యతిరేకంగా అభిశంసన తీర్మానం

5

## ఉపరాష్ట్రపతి పదవికి ఇండియా అభ్యర్థి తిరుచీ శివ

- తమిళనాడు డీఎంకే ఎంపీ పేరు తెరపైకి
- ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు పోటీగా ఇండియా కూటమి వ్యూహాత్మక నిర్ణయం
- నామినేషన్ల దాఖలుకు 22 వరకు గడువు

5



# మేమిచ్చిన నోటీసులే తీసుకోరా..?

## వారం రోజులు సెలవులో ఉన్నానని పోస్టుమేన్ చేత రాయిస్తారా?

## లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ మోహన్‌పై హైకోర్టు మండిపాటు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

వైఎస్సార్ కడప జిల్లా, లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌పై హైకోర్టు మండిపడింది. మోహన్ తాము జారీ చేసిన నోటీసులను తీసుకోకుండా ఉండేందుకు, వారం రోజులుగా తాను సెలవులో ఉన్నట్లు పోస్టుమేన్ చేత రాయించారని హైకోర్టు అభిప్రాయపడింది. ఎస్ఐ చెప్పకుంటే హైకోర్టు నోటీసుల విషయంలో ఓ పోస్టుమెన్‌కు ఇలా రాసేంత ధైర్యం ఉండదని ఘాటుగా వ్యాఖ్యానించింది. మనదేశంలో ఏ పోస్టుమేన్ కూడా ఇలా రాసే పరిస్థితి లేదని స్పష్టం చేసింది. వరుసగా ఏడు రోజులపాటు మోహన్ సెలవులో ఉన్నారని పోస్టుమేన్ రాసిన నేపథ్యంలో, అవసరమైతే పోలీస్టేషన్ నుంచి హాజరుపట్టీ తెప్పించి పరిశీలిస్తామని తెలిపింది. ఎస్ఐ తాను చాలా తెలివైన వ్యక్తినని భావిస్తున్నట్లు ఉందని - మిగతా 2లో

# వణుకుతున్న ఉత్తరాంధ్ర

-మొదటిపేజీ తరువాయి

ఉదయం వరకూ 24 గంటల వ్యవధిలో అల్లూరి జిల్లా పాడేరులో అత్యధికంగా 16.1 సెం.మీ. వర్షం కురిసింది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో 15.5, మాడుగుల, కె.కోటపాడులో 15 సెం.మీ. చొప్పున వర్షం పడింది. విశాఖ జిల్లావ్యాప్తంగా సగటున 24 గంటల వ్యవధిలో 12.5 సెం.మీ., అనకాపల్లి జిల్లాలో సగటున 10.7 సెం.మీ. వర్షం కురిసింది. విజయనగరం జిల్లాలో 5.8, అల్లూరి జిల్లాలో 5.1, శ్రీకాకుళం జిల్లాలో 4.4, కాకినాడ జిల్లాలో 4 సెం.మీ. సగటు వర్షపాతం నమోదైంది.



**అల్లూరి జిల్లా అతలాకుతలం**

చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. అల్లూరి జిల్లాలో వాగులు పొంగుతుండటంతో పలుచోట్ల రహదారుల పైకి వరదనీరు చేరుతోంది. కూనవరం మండలంలో కొండ్రాజుపేట కాజ్‌వే పైకి నీరు చేరడంతో 7 గ్రామాలకు, వీఆర్‌పురం మండలంలో అన్నవరం వాగు కాజ్‌వే కూలిపోవడంతో 42 గ్రామాలకు, చింతరేగుపల్లి వద్ద వరదనీరు రహదారిపై ప్రవహిస్తుండడంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు మండలంలో కుయిగూరువాగు పొంగి వరద నీరు ఆంధ్రా%–%ఒడిశా జాతీయ రహదారి%–%326పై ప్రవహిస్తుండడంతో ఆంధ్రా నుంచి ఒడిశాకు రాకపోకలు స్తంభించాయి. సోకిలేరు, జల్లివారిగూడెం, చంద్రవంక, చీకటివాగులు సైతం పొంగడంతో చింతూరు మండలంలో 16 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల చిన్న వంతెనలు కొట్టుకుపోయాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసరాలు భారీ వర్షంతో జలమయమయ్యాయి.

**1.83 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం**

గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరితో పాటు 14 జిల్లాల్లోని 828 గ్రామాల్లో 1.83 లక్షల ఎకరాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. 1.50 లక్షల ఎకరాల్లో వరి, 20 వేల ఎకరాల్లో పత్తి, 5 వేల ఎకరాల్లో మొక్కజొన్న, సజ్జలు, కందులు, వేరుశనగ, పెసలు, మినుము పంటలు ముంపుబారిన పడ్డాయి. జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా గుంటూరు జిల్లాలో 72 వేల ఎకరాలు, బాపట్ల జిల్లా పరిధిలో 41 వేల ఎకరాలు, పశ్చిమ గోదావరిలో 19 వేల ఎకరాలు, కృష్ణాలో 17 వేల ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 12 వేల ఎకరాలు ముంపునకు గురైనట్టు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మిగిలిన జిల్లాల్లో 22 వేల ఎకరాల్లోని పంటలకు నష్టం వాటిల్లింది. కాగా, భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని సీఎస్ కె.విజయానంద్‌తో సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

**నేడు తీరం దాటనున్న వాయుగుండం**

బంగాళాఖాతంలో విశాఖకు సమీపాన ఏర్పడిన అల్పపీడనం రాష్ట్రం నుంచి దూరంగా కదిలి వెళ్లింది. ప్రస్తుతం ఒడిశాకు సమీపంలో కేంద్రీకృతమై ఉంది. దక్షిణ ఒడిశా సమీపంలో తీవ్ర అల్పపీడనంగా మారి.. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు ఆగ్నేయంగా 38 కి.మీ. దూరంలో, కళింగపట్నానికి ఈశాన్యంగా 110 కి.మీ. దూరంలో కొనసాగుతోంది. మంగళవారం వేకువజామున మధ్యాహ్నం గోపాల్‌పూర్ వద్ద తీరం దాటే అవకాశాలున్నాయి. కాగా.. కోస్తాంధ్ర, దక్షిణ ఒడిశా మీదుగా కొనసాగుతున్న రుతుపవన ద్రోణి ప్రభావంతో బుధవారం మధ్యాహ్నం వరకూ కోస్తా, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గాలుల తీవ్రత గంటకు 50 నుంచి 60 కి.మీ. వేగంతో ఉంటుందని, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు బుధవారం వరకు వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు.

**24న మరో అల్పపీడనం!**

ప్రస్తుత తీవ్ర అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం ఈ నెల 24వ తేదీ నాటికి అల్పపీడనంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. కోస్తాంధ్ర తీరాలకు సమీపంలో ఇది ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆ సమయంలో మళ్లీ వర్షాలు పుంజుకుంటాయని భావిస్తున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. విదేశాంగ మంత్రి జైశంకర్.. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురీ.. షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్.. రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో వరుస భేటీలు నిర్వహించారు. కేంద్రం నుంచి అందాల్సిన సహకారం, అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ బృందం సింగపూర్‌లో పర్యటించిందని, వివిధ రంగాల్లో రాష్ట్రాభివృద్ధికి ఆ దేశ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి వివరించారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, రాజధాని అమరావతి పనులు మళ్లీ పట్టాలెక్కాయని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తొలిసారిగా పార్లమెంటు ప్రాంగణంలోని టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయాన్ని లోకేశ్ సందర్శించారు. ఆయన్ను పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, టీడీపీ, జనసేన ఎంపీలు ఘనంగా సత్కరించారు. అలాగే నిర్మలా సీతారామన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఉదారంగా ఆర్థిక సాయం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కూడా లోకేశ్ కలిశారు. రాష్ట్రంలో జీడి, మామిడి, మిర్చి బోర్డులు ఏర్పాటుచేయాలని కోరారు.

**ముమ్మరంగా సాగు పనులు..**

ఖరీఫ్‌లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, యూరియా కొరత ఉందని, వెంటనే కేటాయించాలని నడ్డాను లోకేశ్ విజ్ఞప్తి చేశారు. నడ్డా సానుకూలంగా స్పందించారు. బుధవారం (21వ తేదీ) నాటికి 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక పరిశ్రమల అభివృద్ధి, యువతకు ఉపాధి కోసం ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు సహకరించాలని లోకేశ్ కోరారు. విశాఖ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయాలని, ఇందుకు వందెకరాల భూమి సిద్ధంగా ఉందన్నారు.

**వలస వెళ్లే కార్మికుల సంక్షేమానికి బీమా..**

విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు సహకరించాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను లోకేశ్ కోరారు. 'సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10 లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8 లక్షలు, ఐరోపా దేశాల్లో 4 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవం కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించండి. ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. వలస కార్మికులకు ఓవర్సీస్ శిక్షణ, మైగ్రేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్‌ట్రాక్ అనుమతులు, నిధులు ఇవ్వండి. యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి డేటా షేరింగ్‌కు సహకరించండి' అని కోరారు.

**జలరవాణాకు సహకరించండి..**

మారిటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జల రవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కేంద్ర మంత్రి సోనోవాల్‌ను లోకేశ్ కోరారు. రాష్ట్ర విభజన చట్టం కింద హామీ ఇచ్చిన దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు 2వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పోర్టు అనుబంధ రంగాల్లో రూ.26 వేల కోట్ల పెట్టుబడులతో ఐదు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, 30 వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని వివరించారు. సాగర్‌మాలలో రాష్ట్రంలో రూ.1.14 లక్షల కోట్ల విలువైన 110 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ యాంకరేజ్ పోర్టుల్లో వార్ఫులు, స్లిప్‌వేల అప్‌గ్రేడ్, జీవవైవిధ్యం కోసం రూ.200 కోట్లు మంజూరు చేయాలని కోరారు. గోదావరి–కృష్ణా నదులపై కొత్త జలరవాణా మార్గాలు, కార్గో టెర్మినల్స్, ఫ్లోటింగ్ జెట్టీల అభివృద్ధికి రూ.127.5 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**క్వాంటమ్ వ్యాలీకి ఆర్థిక సాయం..**

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, క్వాంటమ్ ఆవిష్కరణల్లో ముందున్న ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందించాలని మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను లోకేశ్ కోరారు. రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మొట్టమొదటి జాతీయస్థాయి క్వాంటమ్ క్లస్టర్‌గా అమరావతి క్వాంటమ్ వ్యాలీ పార్కుకు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. క్వాంటమ్ వ్యాలీకి రూ.1,000 కోట్లు, రతన్ టాటా హబ్‌కు రూ.300 కోట్లు సాయం అందించాలని కోరారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ర్యాపిడ్ టెక్ ఇంక్యుబేషన్, క్వాంటమ్, బయోటెక్, గ్రీన్ టెక్నాలజీ రంగాల్లో ఎమ్ఎస్ఎంఈల ప్రోత్సాహానికి కేంద్ర మంత్రి అంగీకరించారు.

**సత్వరమే రిఫైనరీ కార్యకలాపాలు**

రాష్ట్రంలో బీపీసీఎల్ సంస్థ నిర్మించే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ త్వరితగతిన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సహకరించాలని పెట్రోలియం మంత్రి పురీని లోకేశ్ కోరారు. ఈ ఏడాది చివరికి బీపీసీఎల్ రిఫైనరీని ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తున్నామని, కేంద్రం తన వంతుగా ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసేందుకు తోడ్పాటునివ్వాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో దీపం–2 పథకం కింద బీపీఎల్ కుటుంబాలకు ప్రతిఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను అందజేస్తున్నామని, దీనిని ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై)తో అనుసంధానం చేయాలని కోరారు.

**రాధాకృష్ణన్ క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు: లోకేశ్**

ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు రాష్ట్ర మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఢిల్లీలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన అనుభవం రాబోయే రోజుల్లో దేశానికి సమర్థ సేవలు అందించడానికి ఆయనకు ఉపకరిస్తుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన రాధాకృష్ణన్ తమలాంటి కొత్తతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ ఎంపీలు ఉన్నారు.

**హైదరాబాద్-గొల్లపూడి ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించండి**

విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు–మచిలీపట్నం నడుమ ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని గడ్కరీని లోకేశ్ అభ్యర్థించారు. 'హైదరాబాద్–అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్‌హెచ్–65 జాతీయ రహదారిది కీలక పాత్ర. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్–గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా డీపీఆర్‌లో చేర్చండి. విజయవాడలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకరించండి. ఎన్ హెచ్–16 వెంబడి విశాఖలో 20 కిమీ, విజయవాడలో 14.7 కిమీ మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్ల కోసం నాగపూర్ మోడల్‌లో అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేశాం. కర్నూలు–ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ–గుంటూరు మధ్య ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు–ఎన్‌హెచ్ 216 మధ్య దక్షిణ రహదారి, కాణిపాకం వినాయక దేవాలయం లింక్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టండి. బెంగళూరు–చెన్నై రహదారికి నేరుగా కనెక్టివిటీ కోసం రూ.3 వేల కోట్లతో కుప్పం–హొసూరు–బెంగళూరు మధ్య 56 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయండి' అని

## విషం చిమ్మడమే వైకాపా సిద్ధాంతం

-మొదటిపేజీ తరువాయి

పెట్టుకొని నాయకులు మరింత క్రమశిక్షణతో మెలగాలి. మీ వ్యవహారశైలితో ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తేవద్దు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో నామినేషన్ స్వీకరణ నుంచి పోలింగ్ వరకు అన్ని వ్యవస్థలు చట్టబద్ధంగా పనిచేశాయి. అందుకే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికైనా కూటమి అభ్యర్థులు ఇలాగే గెలవాలి. ప్రజల అవసరాలు తీర్చి, వారితో మమేకమైతే ఇది సుసాధ్యం' అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**ముఖాముఖి మాట్లాడుతున్నా.. పొరపాట్లు చెబుతున్నా**

'ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో ముఖాముఖి మాట్లాడుతున్నాను. స్థానిక పరిస్థితులు, మంచిచెడులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను చర్చిస్తున్నా. పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలి. ప్రజలు మన మీద పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా పనితీరు ఉండాలి. సంస్థాగత కమిటీల్ని ఈ నెల చివరి నాటికి పూర్తి చేయండి' అని చంద్రబాబు తెలిపారు.

**త్వరలోనే మిగతా నామినేటెడ్ పదవులు**

'కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేయడానికి చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతమయింది. 1.24 కోట్ల కుటుంబాల్ని కలిశాం. నాయకులు ఏ గ్రామానికి, ఏ సమయంలో వెళ్లారో కూడా ఆధునిక సాంకేతికత ద్వారా తెలుసుకున్నాం. ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూలత ఉంది. త్వరలోనే మిగతా నామినేటెడ్ పోస్టుల్ని భర్తీ చేస్తాం. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని గౌరవిస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## మేమిచ్చిన నోటీసులే తీసుకోరా..?

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించింది. ఏడు రోజుల పాటు ఎస్ఐ వరుసగా విధులకు హాజరు కాలేదంటే నమ్మలేకున్నామని పేర్కొంది. మరో అవకాశం ఇస్తున్నామని, నోటీసులు తీసుకోవాలని, లేకుంటే తాము విచారణ కొనసాగిస్తామని తేల్చి చెప్పింది. ఈ కేసులో ఎస్ఐ మోహన్ కౌంటర్ దాఖలు చేశారా? లేదా? అన్న దాంతో సంబంధం లేకుండా విచారణ జరుపుతామని తెలిపింది. పూర్తి వివరాల సమర్పణకు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) విష్ణుతేజ సమయం కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్‌ల ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**జల్లా సుదర్శన్‌రెడ్డి నిర్బంధంపై పిటిషన్..**

తన భర్త, ఉమ్మడి కడప జిల్లా గాలివీడు మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని, అందువల్ల అతన్ని కోర్టు ముందు హాజరుపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జల్లా అరుణ గత ఏడాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి, ఎస్ఐ మోహయున్‌పై పలు ఆరోపణలు చేశారు. తన భర్త చొక్కా పట్టుకుని లాక్కెళ్లారని అరుణ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు, కొండారెడ్డి, మోహన్‌లను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చింది. అనంతరం వారికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ వ్యాజ్యాలపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపిన జస్టిస్ రఘునందన్‌రావు ధర్మాసనం తాజాగా సోమవారం విచారణ సందర్భంగా ఎస్ఐ మోహన్‌పై ఘాటు వ్యాఖ్యలు చేసింది.

## అమరావతి నిర్మాణంలో మరో దేశం

విజయవాడ

అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడు మీద ఉంది. 2028 నాటికి రాజధానికి ఒక రూపం తేవాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోక ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరుతూ.. ఆ మధ్య సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులు సింగపూర్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ఓ దేశం ముందుకు వచ్చింది.ఐదు రోజుల పర్యటన నిమిత్తం సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ దేశమంత్రులతో సైతం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. మంత్రి టాన్ సి లంగ్ తో చంద్రబాబు స్వయంగా భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగం కావాలని కోరారు. దీనికి ఆయన అంగీకరించలేదంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అనూహ్యంగా మరో దేశం అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సింగపూర్ కు బదులుగా వియత్నాం ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమరావతిలో రెండు వేల ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేసేందుకు వియత్నాం ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.నవ నగరాల్లో అమరావతిని నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందులో భాగంగా స్టార్టప్ ఏరియాను(ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. దానిని అభివృద్ధి చేయడం ద్వారా అమరావతికి ఒక తుది రూపం తీసుకురావాలని భావిస్తున్నారు. గతంలో ఆ బాధ్యతను సింగపూర్ కు అప్పగించారు. అయితే 2019లో ప్రభుత్వం మారడం.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాజధానుల వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో దానికి బ్రేక్ పడింది. అప్పట్లో సింగపూర్, సి ఆర్ డి ఏ మధ్య 1679 ఎకరాల స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులను దారుణంగా అవమానించింది. రకరకాలుగా అమరావతిపై విషం చిమ్మింది. ఇప్పుడు కూడా చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన నేపథ్యంలో విపరీతమైన మెయిల్స్ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి తరుణంలో వియత్నాం ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో పాలు పంచుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## అనంతలో ఏం జరుగుతోంది

అనంతపురం

ప్రముఖ తెలుగు నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ బూతులు తిట్టినట్టు ఒక ఆడియో ఉదయం నుంచి వైరల్ అవుతున్నది.. జూనియర్ ఎన్టీఆర్ పై వెంకటేశ్వర ప్రసాద్ అనుచితంగా వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో, సినీ వర్గాల్లో సంచలనం కలిగించాయి. వెంకటేశ్వర ప్రసాద్ ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడం వెనుక ఎవరైనా ఉన్నారా అనే చర్చ కూడా మొదలైంది. వాస్తవానికి జూనియర్ ఎన్టీఆర్ కు, వెంకటేశ్వర ప్రసాద్ కు ఎటువంటి వివాదాలు లేవు. అయినప్పటికీ ఆయన జూనియర్ ఎన్టీఆర్ ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు ఎలా చేశారంటూ అభిమానులు మండిపడుతున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో ప్రకారం.. వెంకటేశ్వర ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పై అసభ్యమైన పదజాలం ఉపయోగించారు. ఆయన సినిమాలను ఆడ నిచ్చేది లేదని హెచ్చరించారు. బాబు కుమారుడికి హరికృష్ణ కుమారుడు వ్యతిరేకంగా ఉన్నారని.. అందువల్లే ఆయన చిత్రాలను బహిష్కరించాల్సి ఉంటుందని వెంకటేశ్వర ప్రసాద్ స్పష్టం చేశారు వార్ 2 సినిమా ప్రదర్శనను అనంతపురంలో నిలిపివేస్తామని హెచ్చరించారు.. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. వీటిని ఎన్టీఆర్ అభిమానులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అనంతపురం కు చెందిన ధనుంజయ నాయుడుతో మాట్లాడుతూ వెంకటేశ్వర ప్రసాద్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. సినిమా ప్రదర్శనకు ధనుంజయ నాయుడు వెంకటేశ్వర ప్రసాద్ ను ఆహ్వానించినప్పటికీ ఆయన రాలేదు. పైగా మరిత ఆగ్రహంతో జూనియర్ ఎన్టీఆర్ పై దూషణలు చేశారని తెలుస్తోంది. ఎమ్మెల్యే మాట్లాడిన ఈ ఆడియో సంభాషణ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 19 ఆగస్టు 2025

3

www.viswamvoice.com


# సామాన్య ప్రజలు ఫ్లెక్సీలు పెడితే అనుమతి తీసుకోవాలా?

**ఫ్లెక్సీల నిషేధంపై అధికారుల నిర్ణయం సరికాదు**

**అఖిలపక్ష సమావేశంలో నాయకుల డిమాండ్**

**జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రాన్ని అందజేత**





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలో ఫ్లెక్సీలు,బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నగరపాలకసంస్థ తీసుకున్న ఏకపక్ష నిర్ణయంపై రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. స్థానిక ఎపి పేపర్‌మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణ సాయి కళ్యాణ మండపం లో రాజమహేంద్రి వారసత్వ సంపద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కన్వీనర్ దేశిరెడ్డి బలరామనాయుడు అధ్యక్షతన సోమవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్, జే.టి.రామారావు,రాష్ట్ర బీసీ నాయకులు కే.కే. సంజీవరావు,పిసిసి సభ్యులు బెజవాడ రంగారావు,ఏపీ పేపర్ మిల్ రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్.వి.వి.రెడ్డి,వైసీపీ నాయకులు దూర్వాసుల సత్య నారాయణ,ఎన్. అప్పారావు,చుండ్రు సత్య వీరభద్రరావు, బి.అప్పా రావు, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, మాదిరాజు శ్రీనివాస్,సాయిబాబా, శ్రీపాద సుబ్రమణ్యం,తాడి సూరిబాబు,సురేష్, శ్రీనివాస్,రమణతదితరులు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు నగరంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు,కటౌట్లు ఏర్పాటు చేస్తుంటే అవి తొలగించకుండా సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఫ్లెక్సీలు పెడితే అనుమతి తీసుకోవాలని,జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేయడం సరికాదన్నారు.ఏ కార్యక్రమం చేసుకున్నా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సర్వసాధారణంగా మారిందని,అధికారులు పర్యావరణానికి హాని అంటూ ఏకపక్షంగా నిషేధం విధించడంపై మండిపడ్డారు. నగరంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థలను అందుబాటు లోకి తేవడానికి ప్రయత్నం చెయ్యని అధికారులు ఈ విధంగా ఫ్లెక్సీల నిషేధం అంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నిర్ణయం ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని, అందరూ లక్షల రూపాయలు చెల్లించి హోర్డింగ్స్ ఏర్పాటు చేసుకునేందుకు వీలుకాదన్నారు.రోడ్ల కూడళ్లు, ఆలయాలు, ఆసుపత్రుల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నిబంధన విధించారని మరీ ఇంకెక్కడ ఏర్పాటు చేసుకోవాలని ప్రశ్నించారు. నగరంలో ఉన్నంత కాలుష్యం ఎక్కడా ఉండదని, గోదావరి నీరు పేరుతో మలమూత్రాలు తాగుతున్నామని,దీనిపై ఎన్ని ఉద్యమాలు చేసినా ఏ రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వాలు స్పందించిన పాపాన పోలేదని టీకే విశ్వేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఫ్లెక్సీల నిషేధం నిర్ణయంపై ఇన్‌చార్జ్ కమీషనర్,కలెక్టర్ ప్రశాంతిని కలిసి అఖిల పక్షం తరపున విన్నవిస్తామని తెలిపారు. తక్షణం ఆమె స్పందించ కపోతే వచ్చే సోమవారం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు.మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు.

# సీ.ఎం సహాయనిధి ద్వారా 207 కుటుంబాలకు భరోసా కల్పించాం..

**ఎన్నికల వరకే పార్టీలు ఆతర్వాత అభివృద్ధి... సంక్షేమంలో తేడాలుండవు**

**మీడియా సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జాతీయ జెండా అంటే గౌరవం లేదా, రాజ్యాంగం మీద నమ్మకం లేదా అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రశ్నించారు. సోమవారం ఉదయం గోదావరి గట్టున ఉన్న త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం నాడు జెండా ఎగురవేసి సెల్యూట్ చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని గుర్తుచేసారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న జగన్మోహన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేయకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయం గురించి ప్రజలు అడుగుతున్నారని, దీనికి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల ఓటమి దెబ్బకు మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే, వైసీపీ అధ్యక్షుడు జగన్ మతిస్థిమితం కోల్పోయి ఆఖరికి జాతీయ జెండా ఆవిష్కరణ కూడా చేయలేని పరిస్థితిలో ఉన్నారా ఏమిటి..? అని ఎమ్మెల్యే వాసు వాపోయారు. జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయి ఎదుటివారికి శాపనార్థాలు పెటడంపై ఉన్న ఉత్సాహం స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాకు మొక్కడం మీద ఎందుకు లేకుండాపోయిందని ఎమ్మెల్యే వాసు అన్నారు. పులివెందులలో ఓటమి దెబ్బకు జాతీయ జెండాను కూడా ఆవిష్కరించలేని నిస్సహాయతకు జగన్ చేరుకున్నారా అనిపిస్తోందన్నారు. వయసులో పెద్దవారు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి అమర్యాదగా మాట్లాడుతూ పిచ్చి ప్రేలాపనలు పేలడం ఇకనైనా మానుకోవాలని ఆయన హితవు పలికారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో అక్రమ పద్ధతుల్లో దొంగ ఓట్లతో గెలిచి అధికార మదంతో విర్రవీగుతూ చంద్రబాబు ముఖం చూడాలి అసెంబ్లీకి తీసుకురండని జగన్ అన్నారు కదా అని ఎమ్మెల్యే వాసు గుర్తుచేశారు. మరి ఇప్పుడు సొంత నియోజకవర్గం పులివెందులలో ఓటమి పాలై నెత్తీనోరూ మొత్తుకుంటు గగ్గోలు పెట్టడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన అన్నారు. జగన్ అధికారంలో ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయనివ్వకుండా నిలువరించిన మరిచారా ఏంటి? అని ఆయన ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయి 11 స్థానాలకే పరిమితమై కూడా ఆత్మ పరిశీలన చేసుకుని ఒక ప్రతిపక్ష నాయకుడిగా హుందాగా ఉండాలని, ప్రజాసమస్యలపై పోరాడాలన్నదే తమ ఆలోచన అని అయితే ఇందుకు విరుద్ధంగా జగన్ వ్యవహరిస్తూ వస్తున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. జిల్లాలకు వెళ్లి బల ప్రదర్శనల కింద కార్యక్రమాలు చేస్తున్నారని, ఆ సమయంలో వైసిపిలో కొందరు పిల్ల సైకోలు రప్పా రప్పా అని బరితెగించినట్టు ప్రవర్తించడం వలన ప్రజలు మరింత భయభ్రాంతులకు గురయ్యారని ఆయన అన్నారు. వీళ్లకు ఇంకా బుద్ధి రాలేదని గ్రహించి పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు మరోసారి గట్టిగా మొట్టికాయలు వేశారని, అందుకే డిపాజిట్లు కూడా రాకుండా వైసిపి వాళ్ళు ఓడిపోయారని ఎమ్మెల్యే వాసు విశ్లేషించారు. ప్రజలు స్వేచ్ఛగా పులివెందుల ప్రజలు ఓట్లు వేశారని, అందుకే స్లిప్పుల్లో కూడా స్వేచ్ఛగా ఓట్లు వేశామని ఓటర్లు పేర్కొన్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యం బతికిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పద్ధతి మార్చుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాలని లేకుంటే, 2029 ఎన్నికల్లో వైసీపీకి ఆ 11 సీట్లు కూడా రావని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, వైద్యుల పట్ల నమ్మకం విశ్వాసంతో, ప్రభుత్వ ఆసుపత్రికి జనాలు వెళ్తున్నారని, అందుకే ఓపి పెరిగిందని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేసారు. గతంలో రోజుకి 600 నుంచి,ల్ 700ఓపి వస్తే, ఇప్పుడు 1800ఓపి వస్తోందన్నారు. దీనికి తోడు ప్రయివేటు ఆసుపత్రులలో ఎన్టీఆర్ వైద్య సేవలు నూటికి నూరుశాతం అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ఎప్పటికప్పుడు పెండింగ్ బిల్లులు కూడా క్లియర్ అవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న కార్యక్రమాలు, ఓపి పెరగడం చూసి వైసిపి వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే వాసు విమర్శించారు. కార్యక్రమాలు చూసి వాస్తవం గ్రహించండి, పరిశీలించండి, అంతేకాని దుష్ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రభుత్వాన్ని కించపరిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే వాసు హెచ్చరించారు. వైసిపి అధికారంలో ఉండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కటంటే ఒక్క చెక్కు ఇవ్వగలిగారా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఒక్క సిటీ నియోజకవర్గంలోనే ఈరోజు 34 చెక్కులు ఇస్తున్నామని, ఇప్పటికే 173చెక్కులు ఇచ్చామని, మొత్తం 207 చెక్కులు ఇచ్చామని కూటమి ప్రభుత్వం తరపున గర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. 207 కుటుంబాలను సీఎం సహాయనిధి నుంచి ఆదుకుంటున్నామని అన్నారు. ఈ మొత్తం చెక్కుల విలువ 2కోట్ల 32లక్షల 75వేల 99రూపాయలని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇంకా 54ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని, వీటి విలువ 2కోట్ల 75లక్షల రూపాయలని తెలిపారు. ఏ కుటుంబంలో ఇబ్బంది వచ్చినా పెద్ద కొడుకుగా ఆదుకుంటామని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ మాటను నిలబెట్టుకుంటూ ఎవరైతే ఆసుపత్రులలో చికిత్స కోసం ఇబ్బంది పడుతున్నారో వారికి సీఎం సహాయనిధి నుంచి 40నుంచి 50శాతం చెక్కు రూపంలో ఇస్తున్నారని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల మేరకు ప్రజలు మేలు జరుగుతోందన్నారు. వార్డుల్లోని గానీ నాయకులను గానీ, తిలక్ రోడ్డులోని టీడీపీ కార్యాలయాన్ని గానీ సంప్రదిస్తే, సీఎం సహాయనిధి నుంచి మంజూరు విషయంలో రాజకీయాలు, వారి స్థితిగతులు, మాకు ఓటు వేసారా లేదా అనేది కూడా చూడడం లేదని ఆయన స్పష్టం చేసారు. ఎన్నికల వరకే పార్టీలు ఆతర్వాత పార్టీలు, కులమతాలు చూడకూడదనే విధంగా వెళ్తున్నామని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని, ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని, ఉచిత బస్సు కూడా అమలు చేయడంతో మహిళలు తమ ఆనందాన్ని వీడియోల రూపంలో అప్ లోడ్ చేస్తున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. మొత్తమీద వైకాపా సైకోలు తప్పితే... ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.

# నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలి

**భారీవర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ సూచన**

**108 అర్జీలు స్వీకరణ : కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కలెక్టరేట్ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టమ్ (పి జి ఆర్ ఎస్) పరిధిలో 108 ఫిర్యాదులు స్వీకరించ బడ్డాయి.ప్రజల సమస్యల పరిష్కార దిశలో అధికారులు మరింత జవాబుదారీతనం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. పౌర సేవల విషయంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని, అందుకు అనుగుణంగా నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం లో మొత్తం 108 అర్జీలు స్వీకరించడం జరిగింది. వాటిలో రెవెన్యూ శాఖకు 42, పంచాయత్ రాజ్ %c% గ్రామీణాభివృద్ధి శాఖకు 20, హోమ్ శాఖకు 16, మానవ వనరుల శాఖ (పాఠశాల విద్య)కు 6, విద్యుత్ శాఖకు 5, ఇతర శాఖలకు 24 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పునరావృతమవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె పేర్కొన్నారు. నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించడంలో అధికారులు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**అధిక వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా సూచనలు**

రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. గోదావరి నదిలో వరదనీరు పెరగడం వల్ల ధవళేశ్వరం బ్యారేజీ నుంచి మంగళవారం 10 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేసి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బలహీన వంతెనలు, కల్వర్టులపై వాహన రాకపోకలను నిలిపి వేయాలన్నారు. శిథిలావస్థ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ/వార్డు సచివాలయా లలో మూడు రోజుల పాటు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, పంచాయతీ లలో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని డిపిఒ ను ఆదేశించారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లా, డివిజన్, మండల స్థాయి కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**కొన్ని అర్జీలు :**

రంగంపేటకు చెందిన సుంకర సాయి రత్నం తన భర్త ద్వారా సంక్రమించిన ఆస్తిని తన బావగారి కుమారులు వారి పేరు మీద అక్రమంగా బదలాయింపు చేసుకున్నారని తనకు ఎటువంటి జీవనాధారం లేదని తన తదనంతరం ఆ భూమి వారికి చెందేలాగా చర్యలు తీసుకోవాలని అర్జీ ఇవ్వడం జరిగింది. కొంతమూరు కు చెందిన జి వెంకటేశ్వరరావు రాగాలు చెరువు ప్రాంతంలో 5 సెంట్ల స్థలంలో పశువుల శాల ఏర్పాటు చేసుకున్నానని సదర్ ప్రాంతంలో పాత కరెంటు లేని ఉన్నదని దాన్ని తొలగించవలసిందిగా అర్జీ అందచేసి ఉన్నారు. నిడదవోలు మండలం సింగవరం గ్రామానికి చెందిన ఎం ప్రసాద్ సింగవరం గ్రామంలో ప్రభుత్వ భూమిని స్థానిక ప్రజాప్రతినిధులు వారి ఆధీనంలో ఉంచుకున్నారని ఆ భూమికి రక్షణ కల్పించవలసిందిగా అర్జీ ఇవ్వడం జరిగింది. పెరవలి మండలం మల్లేశ్వరం చెందిన పి. కృష్ణమూర్తి తన ఇంటికి వెళ్లే ఉమ్మడి రహదారి మార్గాన్ని తమ ఇంటి పక్కన ఉన్నవారు ఇంటికి వెళ్లే దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తగిన చర్యలు తీసుకోవాలని అర్జీ ఇవ్వడం జరిగింది. కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డి.ఆర్వో టి. సీతారామ మూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని ఏపీ శెట్టిబలిజ సంక్షేమం , అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు పాపన్న అని కొనియాడారు. గీత కులంలో పుట్టిన పాపన్న కుల,మతాలకు అతీతంగా సామాజిక హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకుడే అయినప్పటికీ ఆయన పోరాట పటిమ జాతీయ వ్యాప్తంగా ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని సత్తిబాబు నివాళులర్పించారు. రాజమండ్రి లాలాచెరువు సెంటర్లో ఇప్పటికే దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని,త్వరలో గౌతు లచ్చన్న,పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఇటీవల కూటమి ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న సేవలను గుర్తిస్తూ లచ్చన్న జయంతిని ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్వహించేందుకు జీవో ఇచ్చిన సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ జగన్,వారి మంత్రి అప్పలరాజు గౌతు లచ్చన్న విగ్రహాల ఏర్పాటును అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారని,వారి చర్యలకు ధీటుగా కూటమి ప్రభుత్వం ఎంతో ఉదాత్తంగా ఆలోచన చేసి గౌతు లచ్చన్న జయంతిని అధికార కార్యక్రమంగా నిర్వయించి,జీవో ఇవ్వడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా కల్లు ఉత్పత్తి తగ్గిపోతున్న నేపథ్యంలో గీత కులాలకు సహకారం అందిస్తూ ఇటీవల చంద్రబాబు నాయుడు గీత కులాలకు మద్యం షాపులు,బార్లలో 10 శాతం రిజర్వేషన్లు, అలాగే లైసెన్స్ ఫీజు లో 50 శాతం రాయితీ ఇవ్వడం పట్ల ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శీలం గోవింద్, కొప్పిశెట్టి సుధీర్,చింతాకుల భాస్కర్ రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లితో వైసిపి మాజీ ఎమ్మెల్యేల భేటీ..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్ను ఆయన నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి,అనంత వెంకటరామిరెడ్డి,వైసిపి నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. మద్యం కుంభకోణం కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఉన్న వైసిపి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ములాఖత్‌లో కలిసి పరామర్శించేందుకు నగరానికి వచ్చిన వారు మాజీ ఎంపీ ఉండవల్లి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.వారి వెంట మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ తదితరులు ఉన్నారు.

## ఉండవల్లితో వైసిపి మాజీ ఎమ్మెల్యేల భేటీ..




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్ను ఆయన నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి,అనంత వెంకటరామిరెడ్డి,వైసిపి నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. మద్యం కుంభకోణం కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఉన్న వైసిపి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ములాఖత్‌లో కలిసి పరామర్శించేందుకు నగరానికి వచ్చిన వారు మాజీ ఎంపీ ఉండవల్లి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.వారి వెంట మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ తదితరులు ఉన్నారు.


## బొబ్బిల్లంక సచివాలయం వన్ నందు అందుబాటులో ఆధార్ సేవలు

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ సీతానగరం మండల ప్రజలకు ఆధార్ సేవలు లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్న దృష్ట్యా నేటి నుంచి 23వ తారీకు వరకు 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు కలవారికి ఆధార్ స్పెషల్ క్యాంప్ బొబ్బిల్లంక గ్రామ సచివాలయం వన్ నందు ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని వారు తెలియజేశారు.

## ఎడిటర్ వాయిస్

# విచక్షణ మరిచిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు తన మాట వినని దేశాలపై తోచిన మోతాదులో సుంకాలు వేయటం నిత్యకృత్యమైంది. ఈ క్రమంలో న్యాయం, ధర్మం, విచక్షణ, హేతుబద్ధత వగైరాలు లేవు. రెండోసారి దేశాధ్యక్షుడైనా తమ దేశం ఎవరెవరితో ఏ స్థాయి వాణిజ్యం నెరపుతున్నదో తెలియని ట్రంప్... వేరే దేశాలు ఎవరితో ఎలాంటి సంబంధాలు నెలకొల్పుకోవాలో, వద్దో నిర్ణయించటానికి తగుదునమ్మా అంటూ తయారయ్యారు. ఈనెల 1 నుంచి మన దేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు లోగడ ప్రకటించిన ట్రంప్, వారం తిరగకుండానే మరో 25 శాతం మేర సుంకాలుంటాయని తాజాగా నిర్ణయించారు. ఇవిగాక పరోక్ష సుంకాలు మొదలవు తాయట. ఇవన్నీ 250 శాతం దాటినా దాటొచ్చని లోగడే ఆయన సెలవిచ్చారు. తన మాట నెగ్గటానికి కనిపించిందల్లా విసిరికొట్టే అల్లరిపిల్లల మొండిధోరణికీ, ట్రంప్ చేష్టలకూ తేడా ఉందా? తనకు రష్యా నచ్చలేదు గనుక ఆ దేశం నుంచి ముడి చమురు కొనరాదని ఆయన శాసిస్తున్నారు. ఉక్రెయిన్‌తో జగడం ఆపేయాలని పదే పదే కోరుతున్నా వినని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై అక్కసుతో ఇవన్నీ చేస్తున్నట్టు అందరికీ కనబడుతోంది. కానీ అసలు కారణాలు వేరు. నిజానికి రష్యా చమురు కొని ప్రపంచమార్కెట్లు స్థిరంగా ఉండేలా చూడమని గతంలో చెప్పింది అమెరికాయే! ప్రేమాభిమానాలను అపాత్రదానం చేయకూడదు. ట్రంప్ వ్యవహారశైలి చూచాయగా తెలుస్తున్నా, తొలి దఫాలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయన పట్ల సానుకూలంగా ఉన్నారు. దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలకు సానుకూలత అవసరమే. కానీ దానికి కూడా అవధులుంటాయి. 2019 సెప్టెంబర్‌లో అమెరికాలోని టెక్సాస్‌లో 'హౌడీ మోదీ' కార్యక్రమమైనా,ఆ మరుసటేడాది ట్రంప్ భారత్ సందర్శించినప్పుడు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన 'నమస్తే ట్రంప్' అయినా దౌత్య పరిమితులు దాటాయన్న విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం సంగతి సరే... పౌరులు కూడా ఆ మాదిరే ఉన్నారు. అమెరికాలోని కొందరు ఎన్నారైలు ఆయన దేశాధ్యక్షుడు కావాలని యజ్ఞయాగా దులు చేశారు. అంతేకాదు... ప్యూ రీసెర్చ్ సంస్థ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక ప్రపంచ వ్యవహారాల్లో ట్రంప్ వ్యవహారశైలిపై 24 దేశాల్లో 28,333 మందిని సర్వే చేస్తే సగం మంది భారతీయులు ఆయనపై విశ్వాసం వ్యక్తపరిచారట. ఆ సంగతి అప్పట్లో ఆ సంస్థ ప్రకటించింది. టర్కీ, జర్మనీ, మెక్సికో లాంటి దేశాల్లో మాత్రం అత్యధికులు (80 శాతం పైగా) ట్రంప్‌పై నమ్మకం లేదని తెలిపారు. ఈ ఫలితాల్లో మనం హంగేరి, ఇజ్రాయెల్, నైజీరియా, కెన్యాల సరసన చేరాం. అయితే ట్రంప్ వికృత విన్యాసాలు గమనించాక మోదీ ఆయన విషయంలో దృఢవైఖరి ప్రదర్శిస్తున్నారు. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి అన్నదాతల, మత్స్యకారుల ప్రయోజనాలను విస్మరించే ప్రశ్నే లేదని గురువారం ఆయన మరోసారి కుండబద్దలు కొట్టారు. ఇందుకు వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి వచ్చినా సిద్ధమేనన్నారు. మోదీ, ట్రంప్‌ల మైత్రి గురించి ఉన్న అభిప్రాయంతో సుంకాల ఒప్పందంలో అమెరికాదే పైచేయి అవుతుందనుకున్న మన విపక్షాలకు ఇది నిరాశ కలిగించే పరిణామమే. దేశంలో 70 కోట్లమంది ప్రజానీకం ఆధారపడి బతికే రంగాలను విదేశాలకు గంపగుత్తగా అప్పగించే దుస్సాహసం ఎవరైనా చేయగలుగుతారా? పైగా అవి జన్యుమార్పిడి చేసినవి. ఆ చెత్త మన మార్కెట్లను ముంచెత్తితే కలిగే దుష్పరిణామాల గురించి చాన్నాళ్లుగా పర్యావరణవాదులు చెబుతూ వచ్చారు. తమ సాగు, పాడి ఉత్పత్తులపై అసలు సుంకాలే విధించరాదన్నది ట్రంప్ ఆంతర్యం. ఆశపడటం సహజం... కానీ అది దురాశగా మార రాదని ఆయన గారికి చెప్పేదెవరు? 'జీరో' సుంకాల సంగతి బహిరంగంగా చెబితే నలుగురూ నోళ్లు నొక్కుకుంటారని



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# విప్లవం.. చాలించాలి

ఇనుకొండ తిరుమలి రాసిన 'అరణ్యవాసంలోనే విప్లవ ప్రభాతం' వ్యాసం 'ఆంధ్రజ్యోతి'లో 25.7.25న ప్రచురితమైంది. నక్సలైట్లు తమ ఉద్యమాన్ని విరమించి రాజ్యానికి లొంగిపోవాలని తిరుమలి సలహా ఇచ్చారు. ఇది చాలా మంచి విషయం. గిరిజన ప్రాంతాల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ల చేతుల్లో పడనీయకుండా అడ్డుపడుతున్నామని మావోయిస్టులు పైకి చెబుతున్నారు గానీ వాళ్ల అసలు లక్ష్యం మార్క్స్ ప్రవచించిన వర్గపోరాటం, వర్గ శత్రు నిర్మూలన, సాయుధ విప్లవంతో ప్రభుత్వాధికారాన్ని చేపట్టడం. డ్రగ్ టెస్టింగ్‌లో విఫలమై, 'రోగంకన్నా హానికరమైన మందు'గా లోకం ముందు రుజువైన వికృత సిద్ధాంతమే మార్క్సిజం. 'మార్క్స్ సిద్ధాంతం ఆచరణలో పెట్టబడిన ప్రతిచోట పెద్దమ్మ (దరిద్ర దేవత) నాట్యమాడును దద్దమ్మా' అని తురగా రామకవి చెప్పినట్లు.. ఇనుప గజ్జెలతల్లి తాండవించడంతో రష్యా, చైనా, తూర్పు యూరప్ సమాజాలు నెత్తీ నోరు కొట్టుకుని కమ్యూనిస్టు వ్యవస్థను వదిలించుకున్న చరిత్ర మనకు తెలిసిందే. మార్క్సిజం ఒక కుహనా రాజకీయ తార్కిక సిద్ధాంతం. భారతదేశంలో మళ్లీ ఆ విఫల ప్రయోగాన్ని చెయ్యడానికి, ఆ విషప్రాయమైన ఔషధాన్ని భారత ప్రజల గొంతుల్లో బలవంతంగా పొయ్యడానికి కంకణబద్ధులై పని చేస్తున్నారు మన మావోయిస్టు అడవి వీరులు, అర్బన్ నక్సలైటు మేధావులు. అసలు ఎవరో ఆయుధాలు సమకూర్చుకుని, విప్లవ సైన్యాన్ని చేర్చుకుని తాను చెప్పిన విప్లవాన్ని సాధించడానికి మన్ను, మిన్ను ఏకం చెయ్యాలని మార్క్స్ చెప్పలేదు. గతితార్కిక పరిణామాల ద్వారా చరిత్ర క్రమంలో ఎవ్వరూ ఆపలేని విధంగా శ్రామిక విప్లవం దానంతటదే వచ్చేస్తుందని తన మేనిఫెస్టోలో చెప్పారు. ఆయన చెప్పిన విధంగా ప్రపంచంలో ఏ ఒక్కచోట కమ్యూనిస్టు విప్లవం రాలేదు, కార్మికవర్గ నియంతృత్వం ఏర్పడలేదు. మన నక్సలైట్లు, లేక మావోయిస్టులు ఇంత పోరాటం ఆ విప్లవం కోసం చేస్తున్నారంటేనే.. మార్క్స్ చెప్పినట్లు చరిత్ర నడవడం లేదని, ఆయన సిద్ధాంతం, భవిష్యవాణి వట్టి కల్లలని రుజువైపోయింది కదా?! అయినా ఇప్పటికీ కొందరు ఆ మార్క్స్ వాదాన్ని అంటి పెట్టుకుని అడవుల్లోనూ, నగరాల్లోనూ కొనసాగుతున్నారంటే అందుకు కారణం వాళ్లకు అధ్యయనం, చరిత్ర విశ్లేషణ లేకపోవడం. వాళ్లు మరో ప్రపంచపు అనుభవాల నుంచి ముఖం తిప్పుకోవడం, మార్క్సిజం చేత కట్టించుకున్న పుస్తెను తెంపుకోలేకపోవడం. అంతేకాదు వామపక్ష తీవ్రవాద బృందాలు వేర్పాటువాదులతో, మతతత్వపు ఉగ్రవాదులతో చేతులు కలపడం దేశ ప్రజల దృష్టిలో స్పష్టంగానే పడుతోంది.



ఇది వాళ్ల నైరాశ్యానికి, వాళ్ల సిద్ధాంతంపై వాళ్లకే విశ్వాసం జారిపోయి వేరే దేన్నో పట్టుకుని వేళ్లాడుతున్న పరిస్థితికి నిదర్శనం. ఈ నిజాయితీరాహిత్యం ఇంతటితో ఆగిపోవడం అన్ని విధాలా ఉత్తమం. అంతేకాదు. పత్రికల్లో వామపక్ష ప్రముఖుల ప్రస్తావనలు, చరిత్రలు ప్రచురించేటప్పుడు వాళ్లను విప్లవ వీరులంటూ కీర్తించే పద్ధతి మానెయ్యాలి. కవులు, రచయితలు ఆ విఫల విప్లవం పైన ఆకర్షణ, ఆరాధన కలిగించే పడికట్టు రచనలు చేయడానికి స్వస్తి పలకాలి. కమ్యూనిజం వచ్చిన కొత్తలో అది పేదలకు ఏదో మేలు చేస్తుందన్న విశ్వాసంతో, కొందరు సదుద్దేశంతోనే ఆ దారిలో నడిచారు. తమ మాట వినే వాళ్లను నడిపించారు. కానీ ఇప్పుడు ఆ విశ్వాసం పొరపాటు అని చరిత్ర చెబుతోంది. సమాజంలో అసమానతలు, అన్యాయాలు, పేదరికం ఉండవచ్చు. కానీ మార్క్స్ ప్రతిపాదించిన సిద్ధాంతం మాత్రం అందుకు పరిష్కారం కాదు. ఆయన చూపిన దారి అధోగతికే రహదారి. పెట్టుబడిదార్లను ద్వేషించినంతగా మార్క్స్ ఇంకెవరినీ ద్వేషించలేదేమో. కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా 'పెట్టుబడులను తీసుకువచ్చి, సంపదను సృష్టించి అభివృద్ధి సాధించాలి' అనే విధానమే ప్రపంచాన్ని నడిపిస్తోంది. మరైతే ఇక ఏ విప్లవం వర్ధిల్లాలి? పెట్టుబడిదార్లు, కార్మికులు కూడా సమాజ ప్రగతికి అవసరమే. ఒకరి వల్ల మరొకరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం, సమాజ వ్యవస్థ జాగ్రత్త వహించాలి తప్ప, ఏదో ఒక వర్గాన్ని నిర్మూలించేయడం ఆర్థిక వివేకం కాదు.

# పార్టీపర రిజర్వేషన్లు మోసపూరిత ఆలోచన

అధికారమనే పులి మీద స్వారీ చేయాలని కలగనేవాడు ముందుగా ప్రమాద సమయంలో ప్రాణాపాయం లేకుండా దాన్నుంచి దిగడం నేర్చుకోవాలి. అట్లా దిగడం నేర్చుకోనట్లయితే అంతిమంగా పులికి ఆహారం కావాల్సి వస్తది. ఇప్పుడు 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పరిస్థితి అలాగే ఉన్నది. రాహుల్ గాంధీకి ఉన్నంత చిత్తశుద్ధి తెలంగాణ పాలకులకు లేకపోవడం తోనే 42శాతం రిజర్వేషన్లు అమలు కావడం లేదనేది బహుజన బుద్ధిజీవుల వాదన. 2023 ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ జడ్చర్ల సభలో ప్రసంగిస్తూ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేపాడుతామని హామీ ఇచ్చాడు. ఈ హామీ మేరకు రేవంత్‌రెడ్డి సర్కారు ఫిబ్రవరి 4, 2024 నాడు కేబినెట్‌లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే అసెంబ్లీలో ఫిబ్రవరి 16న తీర్మానం చేసింర్రు. ఎనిమిది నెలలు ఆలస్యంగానే అయినా అక్టోబర్ 10 (2024) నాడు కులగణన కోసం ఉత్తర్వులు జారీచేసింర్రు. ఈ మేరకు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన నవంబర్ 6 %-% డిసెంబర్ 25, 2024 మధ్య కాలంలో జరిగింది. తర్వాత ఫిబ్రవరి 2025లో మిగిలిపోయిన వారి కోసం రెండో విడత కులగణన కూడా జరిగింది. ఈ సర్వే ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం మార్చి 17, 2025 నాడు రెండు వేర్వేరు బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఇందులో విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేది ఒక బిల్లు కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆమోదించినది రెండో బిల్లు. ఇప్పుడు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాల బిల్లుని అసలు పట్టించుకోవడం లేదు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుపైనే శ్రద్ధ చూపిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు జరపనట్లయితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోతుండడంతో ఈ హడావిడి నడుస్తున్నది. అట్లాగే సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు కూడా ఆదేశించింది. ఈ రెండు బిల్లులకు అసెంబ్లీలో అన్ని పక్షాలు మద్దతు ప్రకటించాయి. ఏకగ్రీవంగా ఆమోదాన్ని తెలిపాయి. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లులు ఆమోదించుకునేందుకు అఖిలపక్షాన్ని కేంద్రం దగ్గరికి తీసుకువెళతానని హామీ కూడా ఇచ్చాడు. అయితే రాజకీయ ఎత్తుగడలో భాగంగా అఖిలపక్షంగా వెళ్ళి ప్రధానిని కలిసి విన్నవించుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ ఆ దారిన కాకుండా కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చింది. నిజానికి అసెంబ్లీలో మద్దతు ఇచ్చినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయని భారతీయ జనతాపార్టీ ఇప్పుడు ముస్లింలను బీసీల నుంచి తొలగించాలి అనే డిమాండ్‌ని ముందుకు తెస్తున్నది. అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకపోయి అందుకు కలిసి రాని పార్టీలను ప్రజల ముందట దోషిగా నిలబెట్టేందుకు అవకాశమున్నప్పటికీ ఆ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ



ఎంచుకోలేదు. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న సమయంలో గవర్నర్ ఆర్డినెన్స్ అదే విషయమై జారీ చేయడానికి వీలుండదని న్యాయనిపుణులు తేల్చి చెప్పినా రేవంత్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ విషయంలో అడ్వకేట్ జనరల్ సలహా కూడా తీసుకున్నామని ప్రకటించారు. మరి ఇంత పకడ్బందీగా తయారు చేసిన 285%-%ఎ పంచాయతీరాజ్ బిల్లు సవరణ ఆర్డినెన్స్ ఇప్పటికీ జారీ కాలేదు. గవర్నర్ ఈ బిల్లుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదం తెలుపడు అని కచ్చితంగా తెలిసినప్పటికీ రాజకీయ క్రీడలో భాగంగా సవరణ బిల్లుని గవర్నర్‌కు పంపించారు. ఈ బిల్లు ఇట్లా ఉండగానే ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చారు. ప్రధానిని కలిసి షెడ్యూల్%-%9లో రిజర్వేషన్లు చేర్చాలని ఒత్తిడి పెంచాల్సింది. కానీ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రపతి అప్పాయింట్‌మెంట్ ఇవ్వకుండా బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇవన్నీ బీసీ బిల్లు అమలు పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకించేలా చేస్తున్నాయి. ఇప్పుడు రాహుల్‌గాంధీ ప్రధాని అయితేగానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు అని రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పిండు. నిజానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే ముందు నుంచే షెడ్యూల్%-%9లో తెలంగాణ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని చేర్చాలని పోరాటం చేసేది. అట్లా గాకుండా బీసీల ప్రయోజనాలు తాము మాత్రమే రక్షించగలం అనే ఒక నాటకీయతను ముందుకు తెచ్చింర్రు. జయలలిత ముఖ్యమంత్రిగా ఉండి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావుపై ఒత్తిడి తీసుకువచ్చి షెడ్యూల్%-%9లో చేర్పించి తమిళనాడులో 69శాతం రిజర్వేషన్లను సాధించుకున్నారు. ఆ మార్గాన్ని సరిగ్గా వినియోగించుకొని అందుకు అడ్డుపడినట్లయితే బీజేపీని దోషిగా నిలబెట్టడానికి అవకాశమున్నప్పటికీ ఆ దిశలో రేవంత్ సర్కార్ చర్యలు శూన్యం. అఖిలపక్షంతో పాటు ఢిల్లీని తెలంగాణ ప్రజలతో దిగ్బంధనం చేయడానికి అవకాశమున్నప్పటికీ కాంగ్రెస్ సర్కారు ఆ దిశలో ఆలోచించలేదు. బీసీల పట్ల వారికి చిత్తశుద్ధి లేదని ఈ చర్యలు నిరూపిస్తున్నాయి. ఇప్పుడు 42శాతం పార్టీపరంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కొత్త రాగమెత్తుకున్నది. ఈ విషయమై రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో చెప్పిండు కూడా! కాంగ్రెస్ పార్టీది మొదటి నుంచి మోసపూరిత ఆలోచన విధానమే! 2023 సార్వత్రక ఎన్నికల సమయంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇద్దరు బీసీలకు అసెంబ్లీ టికెట్లు జైపూర్ తీర్మానం మేరకు కేటాయిస్తామని నమ్మబలికారు. తీరా నామినేషన్ దాఖలు చేసే తుదిగడువు దగ్గర పడుతున్న కొద్దీ తాత్సారం చేసి 34 సీట్లకు బదులు 19 సీట్లు కేటాయించారు. అందులో నాలుగు సీట్లు ఓల్డ్ సిటీలో ఇచ్చారు. అంటే ఇవన్నీ ఓడిపోయే సీట్లే అని తెలిసే వారికి కేటాయించారు. 42శాతం పార్టీపరంగా ఇచ్చినప్పటికీ అగ్రకులాల నాయకులు పార్టీలకు అతీతంగా బదులుకొని ఓడిపోయే సీట్లల్లో బీసీలను నిలబెట్టి, గెలిచే సీట్లను రెడ్లు, వెలమలకు కేటాయించే అవకాశమున్నది. చట్టపరంగా రిజర్వేషన్లు ఉన్నప్పుడు మాత్రమే బీసీలకు వాటా దక్కుతుంది. లేనట్లయితే అన్ని పార్టీలు కలిసి ఓడిపోయే సీట్లల్లో బీసీలకు టికెట్లిచ్చి, తర్వాత బీసీలకు టికెట్లిస్తే ఓడిపోతారు కాబట్టి వారికి టికెట్లివ్వకూడదు అనే నరేషన్‌ని ప్రచారంలో పెడుతారు. ఇప్పటికైనా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు స్థానిక ఎన్నికలు వాయిదా వేయాలి. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయాలి. తాము పకడ్బందీగా చేశామని చెప్పుకుంటున్న కులగణన వివరాలను కోర్టు ముందుంచి 50 శాతం సీలింగ్ ఎత్తివేతకు న్యాయ పోరాటం చేయాలి. లేదంటే తెలంగాణ బీసీలందరినీ ఢిల్లీకి తరలించి రైతుల మాదిరిగా దేశ రాజధానిని దిగ్బంధం చేసే ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టాలి. అప్పుడు మాత్రమే కాంగ్రెస్‌పార్టీకి ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడుతుంది.

# స్త్రీ శక్తి తో మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

**బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళల స్పందన తెలుసుకున్న కూటమి నాయకులు**

**30 నుండి 75 శాతం పెరిగిన మహిళా ప్రయాణికులు**

**ఉచితంగా బస్సులో ప్రయాణించే మహిళలు ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట ఉంచుకోవాలి.**

**రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కర్ రావు**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచి, అధికారంలోకి రాగానే అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజాదరణ పొందుతూ సూపర్ సక్సెస్ అయ్యాయని సోమేశ్వరం గ్రామ కూటమి నాయకులు పేర్కొన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళలకు ఆగస్టు 15 నుండి ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్న మహిళల స్పందన ను రాయవరం మండలం సోమేశ్వరం గ్రామంలో సోమవారం వారు అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం డిపో నుండి అనపర్తి మీదుగా రాజానగరం వెళ్లే బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడుతూ, స్త్రీ శక్తి పథకం పై వారి అభిప్రాయాన్ని కోరగా, ఒక మహిళ మాట్లాడుతూ తాను జీవనోపాధి నిమిత్తం ప్రతిరోజు ప్రయాణం చేస్తానని, దాని నిమిత్తం నెలకు సుమారు రూ.3000 ఖర్చు అయ్యేవని, ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా బస్సులో ఉచితంగా ప్రయాణం చేస్తున్నానని ఆ డబ్బులు ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం






చేస్తూ, ఆమె కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా సోమేశ్వరం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు శాఖా నాగేంద్ర మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తుందని, సంవత్సరానికి సుమారుగా 2వేల కోట్లు రూపాయలను స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఉచిత బస్సు ప్రయాణం నిమిత్తం కూటమి ప్రభుత్వం వెచ్చించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు శాఖ కోటేశ్వరరావు, కాళ్ళ మణి ప్రసాద్, ఎల్లే గోపి, గరగ కృష్ణార్జున, చింతా పెద్ద కాపు, నాగదేవర శ్రీనివాసరావు, మణి, వీరబాబు పాల్గొన్నారు.

**ఉచిత బస్సు ప్రయాణం పై అధికారుల స్పందన**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శ్రీ శక్తి పథకం పై అధికారుల స్పందన కోరగా రామచంద్రపురం డిపో మేనేజర్ పి. భాస్కర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ కె.రవికుమార్ మాట్లాడుతూ, స్త్రీ శక్తి పథకం వల్ల రామచంద్రపురం నుండి రాజానగరం బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని, 30 నుంచి 75 శాతం మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలు ఒరిజినల్ ఆధార్ కార్డును తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని వారు సూచించారు.

## దివ్యాంగులపై కక్ష సాధింపు చర్యలు అన్యాయం

**దివ్యాంగుల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** దివ్యాంగుల పై కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపట్టిందని అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాయవరం మండలం,వెంటూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ, దివ్యాంగ ఫించన్లు పొందుతున్న అనర్హులు ఏరి వేత పేరుతో, అర్హులైన దివ్యాంగులను సైతం వేల మందిని రాష్ట్రవ్యాప్తంగా తొలగించిందని ఆరోపించారు. చిత్తూరు జిల్లాలో దివ్యాంగుల చేస్తున్న నిరసన దీనికి సాక్ష్యమని అన్నారు, ఒకపక్క పింఛన్లు పెంచి మరోపక్క తొలగిస్తూ, దివ్యాంగ కుటుంబాలను రోడ్డున పడేయడం న్యాయమేనా అని ప్రశ్నించారు. 2010వ సంవత్సరంలో జారీ చేసిన వైకల్య ధ్రువీకరణ పత్రాల్లో ఉన్న వైకల్యం శాతాన్ని తగ్గించడం సమంజసంగా లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ కారణంగా రాబోయే రోజుల్లో ఉపాధి , సంక్షేమ, ఉద్యోగ అవకాశాలు దివ్యాంగులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన దివ్యాంగులు ఎవరైనా పింఛన్లు కోల్పోతే 7993411334, నెంబర్ ను సంప్రదించాలని కోరారు. దివ్యాంగుల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని భరత్ కుమార్ తెలిపారు.

## తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** పరీక్షలు తప్పినందుకు తండ్రి మందలించాడని , క్షణికావేశంలో చెట్టుకు ఉరివేసుకుని యువకుడు మరణించిన ఘటన రాయవరం మండలం పసలపూడి గ్రామంలో చోటు చేసుకుంది. రాయవరం ఎస్సై డి సురేష్ బాబు తెలిపిన వివరాల మేరకు కాకినాడ జిల్లా,తాళ్ళరేవు మండలం పటవల గ్రామానికి చెందిన దంగేటి భద్రం కుమారుడు దంగేటి వెంకటరమణ (19) పసలపూడి గ్రామంలో గల అమ్మమ్మ ఇంటివద్ద ఉంటూ, రామచంద్రపురం వి.ఎస్.ఎమ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతుండగా, పరిక్షా ఫలితాలలో కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడని తండ్రి భద్రం మందలించడంతో మనస్తాపం చెందిన వెంకటరమణ ఆత్మహత్య కు పాల్పడ్డాడని, మృతుడి తండ్రి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు.

# రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేసే వరకు మా పోరాటం ఆగదు

**ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా**

**అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ**

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ (జె.ఏ.సీ) ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పది గంటలకు రామచంద్రపురం రాజగోపాల్ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన, ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నాగా మారింది.ప్రజల న్యాయమైన డిమాండ్ అయిన కాకినాడ జిల్లాలో విలీనం కోసం నాయకులు గళమెత్తారు. రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ తరపున కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బి.సిద్దూ, గౌరవ అధ్యక్షులు గరికిపాటి సూర్యనారాయణ, ఉండవిల్లి గోపాల్ రావు, గాధంశెట్టి శ్రీధర్,గొల్లపల్లి కృష్ణ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు,ఉద్యోగ సంఘాల (జెఏసీ) అధ్యక్షులు ఎం.వేంకటేశ్వర రావు,విఆర్ఓ సంఘాల అధ్యక్షులు మద్దాల బాపూజీ తదితరులు మాట్లాడుతూ అమలాపురం జిల్లా కేంద్రం రామచంద్రపురం నుండి దాదాపు 60 కి.మీ. దూరంలో ఉండడం వల్ల ప్రజలు రోజూ పరిపాలనా పనుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వరదలు, తుఫానులు వంటి విపత్తుల సమయంలో గోదావరి నది పొంగిపోవడం, రహదారులు మునిగిపోవడం,రవాణా ఆగిపోవడం వలన ప్రజలు అత్యవసర అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆసుపత్రులకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. విద్యార్థులు తమ చదువుల కోసంసతమతమవుతున్నారు.మరోవైపు కాకినాడ జిల్లా కేంద్రం రామచంద్రపురానికి కేవలం 25 కి.మీ. దూరంలో ఉంది.అక్కడే






ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఆధునిక వైద్య సదుపాయాలు, విశ్వవిద్యాలయం, కళాశాలలు, ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయి. రామచంద్రపురం కాకినాడ జిల్లాలో చేర్చితే వైద్యం, విద్య,ఉపాధి,పరిపాలన అన్నీ ప్రజలకు సులభతరం అవుతాయి. గతంలో పునర్విభజనలో రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో చేర్చే ప్రతిపాదన ఉన్నా అమలు కాలేదు.2022%-%23లో జరిగిన జిల్లాల విభజనలో రామచంద్రపురాన్ని కోనసీమ జిల్లాలో చేర్చడం ప్రజలపై చేసిన ఘోర అన్యాయం అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల పునర్విభజన సబ్ కమిటీలో ఈసారి తప్పకుండా రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని జె.ఏ.సీ గట్టిగా డిమాండ్ చేస్తుందని అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ జేఏసీ ప్రతినిధులు రామచంద్రపురం ఆర్.డీ.ఓ అఖిల ప్రియ వారికి వినతి పత్రం అందజేశారు, రామచంద్రపురం మండల పరిషత్ ఎంపీపీ అధ్యక్షురాలు అంబటి భవాని వారికి వినతి పత్రాలు అందిస్తూ మండల పరిషత్ కౌన్సిల్ లో తీర్మానం చేయాలని, చాలా గ్రామాలు నియోజకవర్గానికి అనుకూలంగా తీర్మానం చేశారని,ఇంకా ఉన్న గ్రామాలు కూడా తీర్మానం చేయించాలని ఆమెను కోరారు.ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సీనియర్ న్యాయవాదులు గాలింకి చిట్టిబాబు,దొమ్మలపాటి సత్యనారాయణ, సిపిఐ నాయకులు శారద, పీ.వై.ఎల్ నాయకులు అంబటి కృష్ణ,టిడిపి పట్టణ నాయకులు కె.బాబూరావు, ఎన్.బలరాం,నాయుడు మాస్టర్,టీ.ఎస్. ఆర్.పీ.వర్మ (వాసు,) రామచంద్రపురం కౌన్సిలర్ అంకం శ్రీను,పి.మధు, జనసేన పట్న నాయకులు బుంగ రాజు,నల్లా వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్టర్ నంద, ఖాన్,కోట శ్రీను,బీజేపీ నాయకులు కె.హరిబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు హమ్మద్, జర్నలిస్టు వెంకట రమణ, ఎస్సీ,ఎస్.టీ ఫెడరేషన్ నాయకులు ఎం.ప్రభాకర్, కార్మిక నాయకులు రాజు జనసేన నాయకులు నల్లా సుధాకర్,నున్న చిట్టిబాబు,సయ్యద్ ఫజల్,చిన్న కాపు,కాజులూరు మండల నాయకులు దేగల నాగేంద్ర,ఆకుల అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఓటు దొంగల పై కాంగ్రెస్ పార్టీ నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ




అమలాపురంటౌన్ విశ్వం వాయిస్ న్యూస్ రాహుల్ గాంధీ కు మద్దతుగా ఎపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి పిలుపుమేరకు అమలాపురం గడియార స్తంభం సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ప్రజాస్వామ్యన్ని నాశనం చేస్తూ బిజెపి మరియు ఎన్నికల కమిషన్ కలిసి చేసిన అక్రమాలకు నిరసనగా ఓటు చోర్ గద్ది చోర్ పిసిసి ఉపాధ్యక్షుల కొత్తూరు శ్రీనివాసరావు నియోజకవర్గ కన్వీనర్ అయితాబత్తుల సుభాషిని, కేకేసి అధికార ప్రతినిధి, పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు బాబి, రాష్ట్ర అధికార మాజీ ప్రతినిధి ముషిని రామకృష్ణ, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, కుడుపూడి శ్రీనివాసరావు, మహబూబ్ షకిల, మార్చ్ వరకు శివన్నారాయణ, ములపర్తి మోహన్ రావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, వస్తా బాబు, సుగ్గ ప్రసాద్, పేరి శర్మ, ముల్లేటి వెంకటేశ్వరరావు, ఈతకోట సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం పునః నిర్మించుటకు శంకుస్థాపన

**20 లక్షలు ఎంపీ నిధులు**



**రామచంద్రపురం రూరల్ విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం వంతెన వద్ద గల శెట్టిబలిజ కోదండ రామాలయం పునర్ నిర్మించుటకు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధుల నుండి 20 లక్షల రూపాయలు ఇటీవల మంజూరు చేసిన విషయం తెలిసిందే.అయితే శంకుస్థాపన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ మరియు తోట పృథ్వీరాజు పాల్గొన్నారు.విరుతో పాటు కే గంగవరం ఎంపీపీ పంపన నాగమణి, సుబ్బారావు,మాజీ ఏపీఐ డిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్,స్థానిక సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి, ఎంపీటీసీ సభ్యులు కనితి వెంకటేశ్వరి అలానే యనమదల,బాపనయ్య చెరువు సర్పంచులు, వెంకటాయపాలెం వైస్ ప్రెసిడెంట్ గంధం బుజ్జి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు దడాల రవికుమార్,గ్రామ పెద్దలు గంధం పుల్లయ్య కాపు,తోట శ్రీనివాస్, శెట్టిబలిజ సంఘం పెద్దలు మరియు ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ చేతుల మీదుగా కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం నియోజకవర్గం కె గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మహా గణపతి,సుబ్రహ్మణ్యేశ్వర, వరాల కనకదుర్గ అమ్మవారి సువర్ణయంత్ర విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా సోమవారం జరిగింది. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తన చేతుల మీదుగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరగడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు.అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని,ప్రతి ఒక్కరూ దైవచింతన, ఆధ్యాత్మిక జీవితం కలిగి ఉండాలని అన్నారు.తొలుత మంత్రి సుభాష్ ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మంత్రి సుభాష్ కు ఘన స్వాగతం పలికి సన్మానించారు.మంత్రి సుభాష్ తో పాటు,భక్త దంపతులచే యోగశాల ప్రదిక్షణ, విగ్నేశ్వర పూజ, మూల



మంత్ర హోమములు,ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## గుబ్బలపాలెంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం

**ఇంటింటికి వంచన ప్రచారంలో పాల్గొన్న మాజీమంత్రి గొల్లపల్లి**



రాజోలు నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :- మలికిపురం మండలం గుబ్బలపాలెం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యల్లమెల్లి రామారావు అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మాజీ మంత్రివ రాజోలు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి గొల్లపల్లి సూర్య రావు,జడ్పీటీసీ సభ్యురాలు బల్ల ప్రసన్న కుమారి హాజరయ్యారు. తొలుత గొల్లపల్లి వైసీపీ నాయకులతో కలిసి స్థానికంగా ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వైసీపీ పార్టీ పతాకం ఆవిష్కరణ చేశారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో గొల్లపల్లి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ప్రజలను నమ్మించి అధికారం లోకి వచ్చి సంవత్సరం దాటినా సూపర్ సిక్స్ అమలు చేయలేదని,సూపర్ సిక్స్ లో రెండో,మూడో అమలు చేసిన అవి అరకొరగా అమలావుతున్నాయన్నారు.జగన్ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమం అందుంచారని, దివ్యంగుల పెన్షనర్లను తగ్గించే కార్యక్రమంలో అర్హత ఉన్న పెన్షన్ దారులను కూడా మోసం చేసి పెన్షన్ ను తీసివేసి, దివ్యంగులను చంద్రబాబు మోసం చేసాడని గొల్లపల్లి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలం అధ్యక్షులు బ్రహ్మాజీ,మండపేట పరిశీలకులు ఆదిత్య కటాకంశెట్టి,రాష్ట్ర,జిల్లా వివిధ విభాగాల ప్రతినిధులు సహదేవ్ తాడి,చింత వరప్రసాద్,మోకా సురేష్,ఉచ్చుల విష్ణు, జాషువా గుర్రం,మణికంఠ,శ్రీరామ్,పిచ్చుక సూరిబాబు,గెడ్డం లక్ష్మణ రావు,వడ్డి కృష్ణారావు,ఇంజెటి బాబురావు,యల్లమెల్లి రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 18** స్థానిక పట్టణం చేపల మార్కెట్ లో నూతనంగా 34 లక్షలతో నిర్మించబోయే షెడ్డు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బండారు గోవింద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, భాస్కర్ల, ఆర్డీఎస్ ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, నల్లా సుబ్బారావు, బిజెపి పట్టణ అధ్యక్షులు అయ్యల భాస్కరరావు గోపరకొండ గంగన్న స్వామి కొండేటి జయలక్ష్మి బండి శ్రీనివాస్ చల్లా రామకృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమలాపురం లో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పట్టణం 27 వార్డులో నూతనంగా నిర్మించిన అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బండారు గోవింద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, భాస్కర్ల, ఆర్ డి ఎస్ ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, నల్లా సుబ్బారావు, గెల్లా మీనాకుమారి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీలో చేరిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పసగడుగుల బాబురావు, రిటైర్డ్ ఎంఈఓ కంటే ఉదయ భాస్కర్ చౌదరి

**పార్టీలోకిసాదరంగా స్వాగతించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం మామిడాడ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పసగడుగుల బాబురావు, గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ కంటే ఉదయ భాస్కర్ చౌదరి తమ అనుచరులు తో కలిసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి చంద్రబాబు పాలన విధానాన్ని సమర్థిస్తూ జాయిన్ అవుతున్న బాబురావుకి, ఉదయ భాస్కర్ చౌదరికి స్వాగతం పలుతున్నానని



ఇంతకాలం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించిన వీరు పార్టీలోకి వచ్చి ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రభుత్వానికి, పార్టీకి వారదులుగా పనిచేయాలని ఈ మంచి ప్రభుత్వానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్ మాస్టర్ బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలతో పాటు రోడ్లు, మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పనిచేయాలని ఈరోజు తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, బుర్రి సత్తిబాబు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు కోన బాబురావు, మంచాల మల్లేశ్వరరావు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, గోన చక్ర రావు, మామిడాడ టిడిపి నేతలు వేగి రామకృష్ణ,పెంట కోట సత్యనారాయణ, వేగి రాంబాబు, దేశెట్టి శ్రీనివాసరావు, అల్లు రామరాజు, కోరుమిల్లి రమణ, బొడ్డేటి అశోక్, దెయ్యాల సూర్యనారాయణ, అనిపెద్ది శ్రీనివాసరావు, దాడి వెంకటరమణ, వానపల్లి గంగాధర్, సుందరపు నాగు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం లో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పట్టణం 27 వార్డులో నూతనంగా నిర్మించిన అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బండారు గోవింద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, భాస్కర్ల, ఆర్ డి ఎస్ ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, నల్లా సుబ్బారావు, గెల్లా మీనాకుమారి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జీను మణిబాబుకు గోవిందపురం టిడిపి నాయకుల శుభాకాంక్షలు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక జేవియర్ అపార్ట్మెంట్ వద్ద జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన జీను మణి బాబును గోవిందపురం గ్రామ సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీను మణిబాబు మాట్లాడుతూ మనందరి అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి మనందరం సహాయ సహకారాలు అందిస్తూ నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ నాయకత్వంలో మన గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ఎవరికైనా సంక్షేమ కార్యక్రమాలు అందకపోయినట్టయితే వారికి అందే విధంగా ప్రభుత్వం అధికారుల ద్వారా ప్రజలకు పనిచేసే పెడదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మిల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో ఆనందోత్సవాలు

**వైసీపీ అసత్య ప్రసారాలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మహిళలకు స్త్రీశక్తి పేరుతో ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం పై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బస్సు పథకం ప్రారంభమైన మూడు రోజుల్లోనే విఫలమైందని వైసీపీ ఆరోపించడం, సాక్షి పత్రికలో అసత్య కథనాలు ప్రచురించడం నిరాధారమని స్పష్టం చేశారు. గోకవరం డిపో పరిధిలో ఉన్న 54 బస్సుల్లో 42 బస్సుల్లో ఉచిత పథకం అమలులో ఉందని తెలిపారు. కొత్త పథకాలలో ప్రారంభ దశలో కొంతమేర మార్పులు సహజమని, ప్రతిపక్షం అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, మహిళలకు ఇది ఆర్థిక భరోసా ఇస్తోందని అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల కొంతమేర ఆటో కార్మికులకు ఇబ్బంది కలిగిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందని, వారికి అండగా నిలవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలోనే కమిటీ నివేదిక ఆధారంగా ఆటో కార్మికుల కోసం మేలైన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అంతవరకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 2,000 మంది ఆటో కార్మికులకు 25 కేజీల చొప్పున బియ్యం అందజేసి సహాయం



చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి పలు సంక్షేమ పథకాలు సాధించారని చెప్పారు. దీనిని కూడా ప్రతిపక్షం వక్రీకరించి, లోకేష్ ఢిల్లీ పెద్దలను జగన్ అరెస్టు కోసం కలుస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు.జగన్ అరెస్టు చేయించేందుకు మాకు అవసరం లేదు, చట్టం తన పని తాను చేసుకుంటుంది. జగన్‌ను ఎవరైతే అరెస్టు చేయాలో వాళ్లే త్వరలో అరెస్టు చేస్తారు అని నెహ్రూ వ్యాఖ్యానించారు. గతంలో జగన్ ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ తన కేసుల నుండి తప్పించుకోవడానికే వెళ్లారని ప్రజలకు తెలిసిందేనని తెలిపారు. లోకేష్ ఢిల్లీకి వెళ్లే ప్రతి సారి ఎవరిని కలుస్తున్నారో, ఏం సాధించారో కులంకషంగా మీడియాకు వివరించడం జరుగుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్.వి.ఎస్. అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టిడిపి మండల అధ్యక్షులు జీను మణిబాబు (జగ్గంపేట), మారిశెట్టి భద్రం (అభివృద్ధి కమిటీ డైరెక్టర్), కందుల చిట్టిబాబు (జెడ్ రాగంపేట సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**ఈ వారం అన్న క్యాంటీన్ దాత కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షు లు వీరం రెడ్డి రామలింగేశ్వర స్వామి(కాశీ బాబు)**




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లాజగ్గంపేట స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు కిర్లంపూడి మండలంటిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి రామలింగేశ్వర స్వామి (కాశి బాబు) వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు భవనం నిర్మాణంలో ఉందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, రాయి సాయి, చాగంటి వీర వెంకట సత్యనారాయణ, దేగల సత్తిబాబు, ఎస్ వి ప్రసాద్, మారిశెట్టి గంగ, పుర్రె వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు** జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు ఇకపై సత్ప్రవర్త నతో మెలగాలని ఎస్సై టి. రఘునాథరావు సూచించారు.ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ప్రత్యేక కౌన్సిలింగ్‌లో ఆయన మాట్లాడుతూ, రౌడీ షీటర్లు సమాజంలో మంచి వ్యక్తులుగా మారాలని, ఎటువంటి అసాంఘిక చర్యలు, ఘర్షణలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. మీరు అందరూ మార్పు చూపించాలి. సమాజంలో మంచి పేరు తెచ్చుకునే విధంగా ప్రవర్తించాలి. ఎవరైనా మళ్లీ అక్రమాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం అని హెచ్చరించారు.రానున్న వినాయక చవితి పండుగలు శాంతియుతంగా, సఖ్యంగా జరగాలని కోరుతూ, ఎవరు అసాంఘిక కార్యకలాపాలు, అల్లర్లు సృష్టించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## ఐసిడిఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** నిరుపేద మాతా శిశువులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యం బాగుపడేందుకు విశేష కృషి చేస్తున్న అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగపరు చుకోవాలని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో ఐసిడిఎస్ కా ర్యాలయాన్ని ఎమ్మెల్యే నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు సంపూర్ణ ఆరోగ్యవంతులైన బిడ్డలకు జన్మనివ్వాలనే లక్ష్యంతో పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తుందన్నారు. ప్రతిరోజు పిల్లలకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను ఈ కేంద్రాల ద్వారా అందిస్తుందన్నారు. భావి భారత సుందర నిర్మాణమే ధ్యేయంగా అంగన్వాడీ కేంద్రాలు సేవలు అందిస్తున్నాయని నానాజీ అంగన్వాడి కేంద్రాల సేవలను కొనియాడారు అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు టీవీలు, విద్యుత్ కుక్కర్లు, వంట పాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి, సిడిపిఓ వై లక్ష్మి, ఎంపీడీవో సతీష్, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు ,సూపర్వైజర్లు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలో సిపిఎం బృందం పర్యటన..


**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ముంపు పరిస్థితిని తెలుసుకోవడానికి సిపిఎం బృందం కాకినాడ నగరంలో సోమవారం వివిధ ప్రాంతాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణలు మాట్లాడుతూ దుమ్ములపేటలో మెయిన్ డ్రైన్ పరిశీలించగా పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయి, విపరీతంగా పూడికతో డ్రైన్ నిండిపోయి ఉందన్నారు. ప్రవహించే మురికినీరు నుండి చెత్తను వేరు చేయడానికి ఆ ప్రాంతంలో నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన యంత్రం గత చాలా కాలంగా పనిచేయడం లేదని స్థానికులు సిపిఎం బృందం వద్ద వాపోయారని తెలిపారు. నగర పాలక సంస్థ అధికారులు నగరంలో శివారు ప్రాంతాల్లో కూడా శానిటేషన్ పర్యవేక్షించాలని మే, జూన్ మాసాలలో పూడికలు తీయించాలని సిపిఎం గతంలోనే కోరమన్నారు. పెరిగిన పనిభారానికి అనుగుణంగా సిబ్బందిని కూడా పెంచాల్సి ఉందన్నారు. గతం కంటే నగరంలో ముంపు సమస్య తగ్గడం అభినందనీయమన్నారు. అయితే మెయిన్ డ్రైన్స్ పూడికలు తీయించి, ఎప్పటికప్పుడు చెత్త తొలగిస్తే



నగరంలో ముంపు సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఆ విధంగా ప్రజల ఆరోగ్యాన్ని కూడా రక్షించ వచ్చని వీరబాబు, రమణ తెలిపారు. ఈ విషయమై నగర పాలక సంస్థ అధికారులకు సోషల్ మీడియా ద్వారా తెలియచేయగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. పలివెల వీరబాబు, మలక వెంకటరమణతో పాటు మేడిశెట్టి వెంకటరమణ కూడా బృందంలో ఉన్నారు.

## ముక్కోల్లు-రాజుపాలెం గ్రామాల్లో జగ్గంపేట సి.ఐ

**కిర్లంపూడి తహసీల్దార్,కిర్లంపూడి ఎస్సై సందర్శన**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని ముక్కొల్లు, రాజుపాలెం గ్రామాల్లో గత సంవత్సరం వరదలతో నీట మునిగిన ప్రాంతాలను కిర్లంపూడి తహసీల్దార్ చిరంజీవి, జగ్గంపేట సి.ఐ వై.ఆర్.కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి. సతీష్, పిఎస్ఐ రాజు ప్రత్యక్షంగా సందర్శించారు.ఈ సందర్భంగా జగ్గంపేట సి.ఐ వై.ఆర్.కె శ్రీనివాస్ మాట్లాడుతూ, కాలువలు, వంతెనల దగ్గర పెద్దలు,పిల్లలు ఎవరూ కూడా వెళ్లకూడదని గ్రామ ప్రజలకు సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బాలాజీ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం...

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** బాలాజీ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం, అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మనోహర్ ప్రసాద్, జనావళి వృద్ధాశ్రమం అధినేత మందపల్లి శ్యామ్ పేర్కొన్నారు. సోమవారం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకినాడ విముక్తి కాలనీలో ఉన్న లెప్రసీ వ్యాధిగ్రస్తులకు ఆహారం పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ గునిపే బాలాజీ, ట్రస్టీ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం, అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మనోహర్ ప్రసాద్, జనావళి వృద్ధాశ్రమం అధినేత మందపల్లి శ్యామ్ ముఖ్యఅతిధులుగా పాల్గొని వారి చేతులమీదుగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేదవారికి సహాయం చేయాలనే సత్సంకల్పంతో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు చేస్తున్న బాలాజీ కృషిని అభినందించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ గునిపే బాలాజీ మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో న్యాయబద్దంగా పనిచేస్తున్న తాను




సాటివారికి తనవంతు సహాయంగా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ట్రస్టును స్థాపించానని, భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలను తమ ట్రస్ట్ ద్వారా చేయనున్నామని తెలిపారు. తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## వరి పంటలో ఆరుతడి సాగుతూ అధిక లాభాలు..




**విశ్వం వాయిస్ న్యూస్, చాగల్లు** తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం మల్లవరం గ్రామంలో వరిలో ఆరుతడి పద్ధతి గురించి ఉపయోగం గురించి రైతులతో ట్రైనింగ్ నిర్వహించారు. ఈ ట్రైనింగ్ లో జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ వలి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధి విధానాలు మరియు వాతావరణం లో వచ్చే మార్పులు గురించి చెప్పారు అలాగే వరి పొలంలో ఆరుతడి అనేది చాలా మంచిదని దానివల్ల రైతుకు మంచి జరుగుతుందని అదేవిధంగా నీటి ఆదా విద్యుత్ శక్తి ఆదా పురుగులు తెగులు తక్కువ ఆశించుతాయి మంచి పంటను తీయొచ్చు అని అన్నారు. అదేవిధంగా అగ్రికల్చర్ ఆఫీసర్ వేణు మాట్లాడుతూ ప్రతి రైతు తనకు ఉన్న పొలంలో కొంత అయినా ప్రకృతి వ్యవసాయం చేయాలని పొలంలో కాశయాలు వాడితే మంచిదని చెప్పారు అలాగే ఈ ఆరుతడి విధానం అనేది అందరూ పాటించే పద్ధతి దీని వల్ల రైతులకు ఎటువంటి నష్టం లేదని అందరూ ఈ విధానాన్ని పాటించాలని చెప్పారు అదేవిధంగా రైతులందరిని పొలంలోకి తీసుకువెళ్లి ఏడబ్ల్యుడికి సంబంధించిన పైపును పొలంలో ఫిక్స్ చేయడం జరిగింది. ఫిక్స్ చేసి రైతులకు దాని యొక్క ఉపయోగం గురించి జూనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ వరలక్ష్మి వివరించడం జరిగింది తర్వాత బయోచార ప్రిపరేషన్ గురించి దాని తయారీ విధానాన్ని ఉపయోగాలను పొలానికి ఏ విధంగా ఉపయోగించాలి అని పూర్తిగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు శ్రీనివాస్, పొలవేణి,రత్నకుమారి మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- డాక్టర్ కిల్లి.

శ్రీరంగపట్నం,రాఘవపురంలో వైద్యశిబిరాలు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల వర్షాలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలకు దగ్గు జలుబు వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నాయని కోటికేశవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కిల్లి కృష్ణవేణి అన్నారు. సోమవారం కోటి కేశవరం పీహెచ్సీ పరిధిలో గ్రామాలైన శ్రీరంగపట్నం, రాఘవాపురం గ్రామంలో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజలు కాచి, చల్లార్చిన నీటినే త్రాగాలన్నారు. ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే భుజించి, రిఫ్రిజిరేటర్ లలో నిలువ ఉంచిన ఆహార పదార్థాల వాడకలు తగ్గించాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వర్షపునీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్మూలనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలకు జ్వరం, జలుబు, దగ్గు, విరోచనాలు వచ్చినట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి, వైద్యం చేయించుకోవాలన్నారు. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, వైద్య సిబ్బంది, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## నందమూరు టు పసివెదల రోడ్ల పరిస్థితి అధోగతి



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** చిన్నపాటి వర్షాలకే రోడ్లు జలమయం అవుతున్న పరిస్థితి కొవ్వూరు మండలం నందమూరు టు పసివేదలలో వెళ్లే రోడ్లు చూస్తే అర్థమవుతుంది. నిన్న రాత్రి కురిసిన వర్షాలకు అడుగు లోతు నీరు రావడంతో ద్విచక్ర వాహనదారులు నానాతంటాలు పడుతున్నారు. వర్షం పడితే ఇది చిన్న పాటి కాలువగా మారుతుందని ప్రజల వాపోతున్నారు. అధికారులతో ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోడం లేదని , మాకు సరైన రోడ్లు వేయండి అని ప్రజలు ప్రాధేయపడుతున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.



**విశ్వం వాయిస్ న్యూస్ ,కొవ్వూరు** : కుల, మత, జాతి, వర్గ విభేదాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలనే సంకల్పంతో గొరిల్లా సైన్యాన్ని తయారుచేసి, మొగలాయిలుపై దండెత్తి, వీరోచిత పోరాటంతో గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగరవేసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తూర్పుగోదావరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మార్గానీ సత్యనారాయణ అన్నారు. భారతీయ తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను కొవ్వూరు పట్టణంలోని గ్రామన్ బ్రిడ్జి వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జరిగాయి. కొవ్వూరు నియోజకవర్గం గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పావపన్న గౌడ్ విగ్రహానికి నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మార్గాన్ని సత్యనారాయణ మాట్లాడుతూ గౌడ కులంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసారని తెలిపారు. బహుజనులు రాజ్యాధికారం సాధించాలనే నినాదంతో పాపన్న గౌడ్ జీవించారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని గౌడ యువత ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలు భీమన ఝాన్సీ రాణి, కొండేటి భీమారావు, అత్తిలి రాజు, జొన్న బాలకృష్ణ, మారిశెట్టి మురళీమోహన్, బోల్ల నాగు, మాజీ జెడ్పిటిసి మారిశెట్టి సూర్యప్రకాష్, సిరిబొమ్మల నరేష్, కామన బుల్లి రాజు, చిటికెన సాయి సురేష్, సిద్ధగని శ్రీను, సిద్ధగని మణికంఠ, బెజవాడ రామకృష్ణ,గౌడ సంఘం అనపర్తి నియోజకవర్గ అధ్యక్షులు చత్రపతి శివాజీ గౌడ్, దొమ్మేరు పంగిడి, మీనా నగరం గౌడ్ సంఘ యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల సహకరించాలి

### - చైర్పర్సన్ భావన రత్నకుమారి





**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ సిబ్బందితో ప్రజలు సహకరించాలని కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొవ్వూరు పట్టణంలోని రెండవ వార్డ్ లో డ్రైనేజీ నిండి నీరు రోడ్డుపై ప్రవహించడం తో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి రెండవ వార్డులోని డ్రైనేజీలను పరిశీలించి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ మున్సిపల్ సిబ్బంది చేస్తారులే అనే భావనతో ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను తడి పొడి చెత్త లను డ్రైనేజీలలో వేయడం వలన చెత్త అడ్డుపడి నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో వర్షాలు పడే సమయంలో డ్రైనేజీ నిండి రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు. ప్రతినిత్యం పారిశుధ్య కార్మికుడు ప్రతి ఇంటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నప్పటికీ డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం సరికాదన్నారు. వార్డులోని మెయిన్ డ్రైనేజీ కూడలిలో లారీ టైరు డ్రైనేజీలో చిక్కుకుపోయి దాన్ని ద్వారా నీరు ముందుకు వెళ్లే మార్గం లేకపోవడంతో వర్షం నీరు రోడ్లపై ప్రవహించిందన్నారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో శ్రద్ధ వహించాలని మున్సిపల్ సిబ్బందితో సహకరించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఒకటవ వార్డు కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ సచివాలయ సిబ్బంది మున్సిపల్ శానిటరీ సిబ్బంది వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

## "మీ కోసం" కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై అర్జీలు పరిష్కరించాలి

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం ఆర్డీవో రాణి సుస్మిత



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** "మీ కోసం" కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. సోమవారం స్థానిక కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో రాణి సుస్మిత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, మొత్తం ఈరోజు 21 అర్జీలు పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. వారంలో రెండు రోజులు సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా, డివిజన్ అధికారులతో సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రతి అర్జీని పరిశీలించి దరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**ఈరోజు వొచ్చిన కొన్ని అర్జీలు:**

కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామానికి చెందిన నీరుకొండ వీర వెంకట సత్యనారాయణ కుమారదేవం గ్రామం మూడవ వార్డులో వీధి లైట్లు వెలగడం లేదని, వాటిని బాగు చేయాలని అర్జీ సమర్పించారు. తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన కొప్పాక జయహర్ విజయానంద కుమార్ పైడిమెట్ట గ్రామంలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలి

నులు వారి సత్రం నూతన అధ్యక్షులుగా నాళం శ్రీనివాసరావు...



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** నూతన కార్యవర్గం నీతి నిజాయితీలతో పనిచేస్తూ సంస్థ ఆస్తులను పరిరక్షిస్తూ సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు ఉన్న నూలి వెంకటరత్నం సత్రం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన అధ్యక్షులుగా నాళం శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా బాల దారి ఉమాపతి,తురగా విజయ భాస్కరరావు, తమ్మిర్సి అంజిబాబు, దివిలి సత్యవాణి, కడదారపు నాగమణి, కొల్లి సుజాత, ముప్పన లోకేశ్వర సాంబ శౌర్య, మాదిరెడ్డి కృష్ణవేణి, లచే ఏవో బాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నూతన కార్యవర్గ సభ్యులను దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని సన్నిధిలో పనిచేయడం గొప్ప వరం అని అటువంటి మహోన్నతమైన అవకాశం నూతన కార్యవర్గానికి రావడం అభినందనీయమన్నారు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న నూలు వారి సత్రం ఆస్తులను పరిరక్షిస్తూ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. గతంలో పేద విద్యార్థులకు నిత్యాన్నదానం జరిగేదని కరోనా విపత్కర పరిస్థితుల్లో వాటిని నిలిపివేయడం జరిగిందని నేడు నూతన కార్యవర్గం పేద విద్యార్థులకు నిత్యానుదానాన్ని చేయడంలో తగిన శ్రద్ధ చూపాలన్నారు. విధులు నిర్వహణలో నీతి నిజాయితీలతో నూతన కార్యవర్గం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, బిజెపి నాయకులు పిల్లలమర్రి మురళీకృష్ణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, సూరపనేని సురేష్ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంను ప్రారంభించిన బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం, మునికూడలి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రారంభకులుగా ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి విచ్చేసి పాఠశాల భవనంను రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మరియు బిజెపి ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీటింగ్ లో వెంకటలక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విద్యారంగంలో కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులంతా ఉంపయోగించుకోవాలని తెలిపారు. అలాగే విద్యార్థులంతా క్రమంగా పాఠశాలకు వచ్చి శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఆడపిల్లలకోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు (స్త్రీ శక్తి) పథకం మధ్యతరగతి విద్యార్థులకు మరింత ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా గుర్తుజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సత్య ప్రసాద్ సంతాప సభకు హాజరైన నాయకులు అధికారులు మీడియా ప్రతినిధులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల కాలంలో మృతి చెందిన సామాజిక విశ్లేషకులు, జర్నలిస్ట్ బండి సత్యప్రసాద్ కు రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు, నాయకులు శ్రేయోభిలాషులు ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి కొవ్వొత్తి వెలిగించి నివాళులర్పించారు. జూలై 18న కన్నుమూసిన సత్య ప్రసాద్ సంతాప సభను మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనకు అత్యంత ఆప్తులు,సహచర పాత్రికేయులు,అధికారులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బండి సత్యప్రసాద్ తో తమకున్న అనుబంధాన్ని తాసిల్దార్ అంకం శ్రీనివాస్,ఎంపీడీవో భారతి, ఏపిఓ సత్యవతి,ఎస్ ఐ డి రామ్ కుమార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు హాజరై బండి సత్య ప్రసాద్ అందరితో ఎంతో మంచిగా నడుచుకుంటూ అందరి అభిమానాన్ని పొందారని అన్నారు. పాత్రికేయుడుగా ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకొని ప్రజల సమస్యలు ఎన్నో అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి సమస్యల పరిష్కారం దిశగా పని చేశారని పలివెల గుర్తు చేశారు. రాజానగరం నియోజకవర్గంలో సత్యప్రసాద్ మీడియా మిత్రులకు ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. ఆయన సేవలు మరువలేనివని మీడియా మిత్రులకు ఆయన లేని లోటు తీరనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకుల జితేంద్ర, బత్తుల వీరభద్రరావు(టింకు),నందమూరి చిట్టి స్వామి,సీతానగరం మండల స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆశిష్ లాల్ జన్మదిన వేడుకలు.



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి వర్యులు కె.ఎస్ జవహర్ తనయుడు, యువ నాయకుడు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్ పుట్టినరోజు వేడుకలు సోమవారం కొవ్వూరు పట్టణంలోని వారి నివాసం నందు అభిమానుల ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అభిమానుల సమక్షంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్ కేకును కట్ చేసి అందరికీ అందించారు. కొవ్వూరు నియోజకవర్గం లోని తెలుగుదేశం నాయకులు, అభిమానులు యువ నాయకుడు ఆశిష్ లాల్ ను కొవ్వూరు పట్టణంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడపాటి కాశీ విశ్వనాథ్ మాజీ ఏఎంసీ చైర్మన్ వేగి చిన్న, ఆత్కూరి రాంబాబు, పసలపూడి సుభాష్ చంద్రబోస్, పౌరోజు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ లో పెండింగ్ లో ఉన్న ప్యాడి కమిషన్ నిధులు విడుదలచేయండి - కపవరం పిఏసియస్ చైర్మన్ సుంకర సత్తిబాబు



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** కపవరం సొసైటీ కీ సంబంధించిన పెండింగ్ లో ఉన్న ప్యాడి కమిషన్ నిధులు విడుదలచేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కు కపవరం పిఏసియస్ చైర్మన్ సుంకర సత్తిబాబు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఏలూరు కలెక్టర్ ఆఫీస్ లో నాదెండ్ల మనోహర్ ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే నెలలో రిలీజ్ చేస్తామని , సొసైటీ ని అభివృది పదం లో నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ గంగుమళ్ల స్వామి , సొసైటీ సెక్రటరీ నాగేశ్వరరావు, స్టాఫ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన ప్రధాని మోడీ గద్దె దిగాలి

- ఓట్లు దొంగ..గద్దె దిగు...
- టీ.కే ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఓటర్ల లిస్టులో బిజెపి ప్రభుత్వం అవకతవకలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి కే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో "ఓట్ చోర్ –గద్దే చోడ్"(ఓట్ల దొంగ – గద్దె దిగాలి) నినాదంతో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు భారత ఎన్నికల కమిషన్ లో జరుగుతున్న ఓట్లు చోరీపై నిరసన తెలిపారు.సోమవారం రాత్రి రాజమండ్రి కోటగుమ్మం సెంటర్ నుంచి పాత కూరగాయల మార్కెట్ వద్ద గల గాంధీ,నెహ్రూ విగ్రహాల వరకు కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి.కె విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈడిని (ఎన్ఫోర్స్మెంట్) అడ్డుపెట్టుకొని ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ ద్వారా భారీ మెజార్టీతో గత దశాబ్ద కాలంగా భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నారని ఆరోపించారు.ఈ అవకతవకలలో అనేక అంశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఒకే డోర్ నెంబర్ మీద 60 మంది ఓట్లు సృష్టించారని, జీరో నంబర్ డోర్ నెంబర్ పై వందలాది ఓట్లు నమోదు చేశారని తెలిపారు. నరేంద్ర మోడీ మ్యానుఫ్యాక్షన్ తో ఎన్నికల సంఘం అధికారులు తుత్తుల్లా వ్యవహరించారని విమర్శించారు. బీహార్ ఎన్నికలలో ఊహించిన విధంగా వేలాదిమంది ప్రజలు రాహుల్ గాంధీ వెంట నడిచారని పేర్కొన్నారు. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన ప్రధాని నరేంద్రమోడీ వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ విధానపరంగా 75 సంవత్సరాలు నిండిన వ్యక్తులు రాజకీయాల నుంచి తప్పుకోవాలనే విధానాన్ని అవలంబిస్తున్నట్లు తెలిపారు.ఈ విధానంతోనే మాజీ బీజేపీ నాయకులు ఎల్.కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి లు రాజకీయాలనుంచి తప్పుకున్నారని గుర్తు చేశారు. నరేంద్ర మోడీకి ఆత్మాభిమానం ఉంటే వెంటనే గద్దిగాలని డిమాండ్ చేశారు.మోడీ అధికారంలో ప్రపంచ దేశాలతో శత్రుత్వం పెంచుకున్నాడని తెలిపారు. పాకిస్తాన్, అమెరికా, చైనా, రష్యా తదితర దేశాలు భారత్ కు వ్యతిరేకం అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అరిగెల అరుణ్ కుమారి మాట్లాడుతూ ప్రధాని మోడీ దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఒకే ఇంట్లో 400 నుంచి 500 మంది ఓటర్లు ఉండడం తోపాటు,జీరో డోర్ నెంబర్ పై దొంగ ఓట్లు ఉండడం ఎన్నికల కమిషన్ ను మాన్ ఫైట్ చేసి ఎన్నికలలో విజయం సాధిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.ఈ కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత శారద, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రందొర, అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్తి బుల్లిరెడ్డి, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్,పిసిసి కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ,సెక్రెటరీ ఐ.ఎన్.టి.యూ.సీ జిల్లా అధ్యక్షులు జే.టి. రామారావు,కాకర హరిబాబు,వెలగా రామకృష్ణ,గుత్తికొండ సూరిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిల్డర్ బాబి,జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ అధ్యక్షుడు సబ్బెళ్ళ విజయదుర్గారెడ్డి, జయలలిత,మహిళా సెక్రటరీ షేక్, సీతానగరం మండల అధ్యక్షులు పీర్ల వెంకటేశ్వర్లు,రాజానగరం మండల అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్,జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్,పిసిసి సభ్యులు కిషోర్ జైన్,ఎస్సీ సెల్ జాల నట్రాజ్, బత్తిన చంద్రరావు,దొంతుమల్ల రామ్ కుమార్,దెయ్యాల రాజు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, శ్రేణులు,అభిమానులు పాల్గొన్నారు.

# ఆగస్టు30న "స్ఫూర్తి" కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**రాజమహేంద్రవరం స్థానిక కోరీ సెంటర్ బీజేపీ కార్యాలయంలో ఈ నెల30 న విజయవాడలో నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమ కరపత్రాన్ని ఎమ్మెల్సీ సోము వీర్రాజు , ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఆగస్ట్ 31న సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం అనే నినాదంతో బీజేపీ ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తి ప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుందని జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు, అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో కుల సంఘాలు నాయకులు, కులపెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్ఫూర్తి " కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేసారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సంచార సమాజం సమస్యలు దీర్ఘకాళిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుంటామని , రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార సమాజంలో వివిధ సంచార సంఘాలు మేధావులు నాయకులు కుల పెద్దలు యువత మహిళలు అందరు "స్ఫూర్తి " కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచు ఆహ్వాన కరపత్రిక విడుదల విడుదల చేయడం జరిగింది అని , అలాగే జిల్లాలో సంచార కులాలను కలసి అందరిని ఆహ్వానిస్తామని సంచార సమాజం ఆత్మగౌరవం చరిత్ర త్యాగం పోరాటపటిమ ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్లు మిగతా సమాజానికి ప్రభుత్వాలకు మరియు అధికారులకు తెలిసే విధంగా ఒక పెద్ద పండుగలా "విముక్త జాతుల దినోత్సవాన్ని" జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సిపల్లి హారిక,జిల్లా ఇంచార్జి కృష్ణ భగవాన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి లు మద్దిపాటి స్వర్ణ రజనీ , శెట్టిపల్లి శివనాగరాజు , మరియు జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పొట్టకొట్టడం దుర్మార్గం..

వైసిపి దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్..



**అత్తిలి, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బూటకపు హామీలు గుప్పించి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజలను అత్యంత దారుణంగా వంచిస్తూ దుర్మార్గపు పరిపాలన సాగిస్తుందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగ విభాగం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ పేర్కొన్నారు.అధికారం చేపట్టిన వెంటనే అట్టహాసంగా ఫించన్లు నగదు పెంపుదల చేశామని చెప్పి మరోపక్క లక్షల మంది ఫించన్లు తొలగించి కూటమి ప్రభుత్వం ఫించన్ దార్ల ఉసురు పోసుకుంటుందని దుయ్యబట్టారు.మరీ ముఖ్యంగా వైకల్యం పునః పరిశీలన పేరుతో దివ్యాంగులను నెలలు తరబడి నానా యాగీకీ గురి చేసి తీవ్ర మానసిక వేదనకు గురిచేసిందని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా కాలు కాదపలేని, ఏం పని చేసుకోలేని అనేకమంది దివ్యాంగుల ఫించన్లు తొలగించి వారి జీవనభృతిని లాక్కోవడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు.తొలగించిన ఫించన్లు తక్షణమే పునరుద్ధరణ చేయాలని కోరుతూ చిత్తూరు జిల్లా కలెక్టరేట్ ను దివ్యాంగులు ముట్టడించారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్య పరిష్కారించాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు దిగుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సూపర్ సిక్స్ హామీలు పేరుతో రాష్ట్ర ప్రజలను దారుణంగా వంచించిన కూటమి ప్రభుత్వం తూతూ మంత్రంగా హామీలను అమలు చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేసేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఏం ఒక్కరూ సంతృప్తిగా లేరని,తల్లికి వందనం పథకంలో అనేక మంది అర్హులైన వారికి కోత విధించారని, మహిళలకు ఆర్టీసీ ప్రయాణం రాష్ట్రం అంతా ఉచితం అని అబద్ధపు హామీలను గుప్పించి, ఇప్పుడు ఆ పథకంలో అనేక ఆంక్షలు పొందుపరిచారు అని అన్నారు. పరిపాలనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కేవలం అందినకాడికి ప్రజాధనం దోచుకోవడం లక్ష్యంగా కూటమి పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలపై ఆకస్మిక తనికీలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటి ష్టంగా అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వైద్యాధికారులు పి సి పి ఎన్ డి టి కమిటీ సభ్యులను ఆదేశిం చారు సోమవారం ముమ్మిడి వరం లోని మహిక ఆసుపత్రి నందు స్థానిక భూపయ్య అగ్రహారం సాయి రవీంద్ర ఆసుపత్రి నందు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలను అకస్మి కంగా తనిఖీ చేసి లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలు తీరుపై ఆరా తీశారు. ఆడ శిశువుల జననాల పట్ల వివక్షను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో పిండ లింగ నిర్ధా రణ పరీక్షల నిషేధిత (పీసీపీఎన్డీటి) చట్టాన్ని పటిష్టం గా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పై పరీక్షలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ లింగ వివక్షతను పూర్తిగా రూపు మాపుతూ స్త్రీ పురుష నిష్పత్తి సమాన త్వాన్ని సాధించడం ద్వారా అన్ని విధాలుగా సమాజ హితానికి అవకాశాలు మెరుగు పడతాయన్నారు ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఇందుకు సంబం ధించి పీసీపీఎన్డీటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయా లని ఆమె ఆదేశించారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని డేకాయ్ తనిఖీలు నిర్వహించి చట్టాన్ని ఉల్లం ఘించిన వారిని గుర్తించి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చట్ట ప్రకారం జరిమానాలు శిక్షలు అమలు చేస్తూ ప్రతి స్థాయిలో లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పగడ్బం దీగా అమలు చేస్తూ లింగ మానత్వానికి పాటుపడా లని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ వి భరత లక్ష్మి, వైద్యా ధికారులు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోఆపరేటివ్ సొసైటీలు రైతులకు ప్రోత్సాహకరంగా ఉండాలి

- ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలి..



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కో–ఆపరేటివ్ సొసైటీలు రైతులకు మరింత ప్రోత్సాహకరంగా ఉండాలని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిం చాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.సోమవారం ఉదయం గోరంట్ల వారి కార్యాలయం నందు రూరల్ నియోజకవర్గంలో ఉన్న తొమ్మిది (పి ఏ సి ఎస్) ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, త్రీమెన్ కమిటీ సభ్యులు మరియు సొసైటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన తొర్రేడు సొసైటీ చైర్మన్ దండమూడి బాపినీడు, కాతేరు సొసైటీ చైర్మన్ నున్న బాబురావు, కొంతమూరు సొసైటీ చైర్మన్ అడ్డాల శ్రీను,హుకుంపేట సొసైటీ చైర్మన్ బొప్పన శ్రీను, రాజవోలు సొసైటీ చైర్మన్ వల్లూరి చెంచురాజు, వేమగిరి సొసైటీ చైర్మన్ వెలుగుబంటి వెంకటాచలం (నాని), కడియపులంక సొసైటీ చైర్మన్ గట్టి నరసయ్య, కడియం సొసైటీ చైర్మన్ వెలుగుబంటి రఘురాం (నాని), మురముండ సొసైటీ చైర్మన్ వట్టికూటి జానకిరామయ్య (దత్తుడు) మరియు త్రీమెన్ కమిటీ సభ్యులందరికీ గోరంట్ల అభినందనలు తెలిపారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం అయిపోయాయని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఇప్పుడిప్పుడే వ్యవస్థలన్నీ గాడిలో పెడుతున్నారని, ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ, మరోపక్క ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తు న్నారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన త్రీమెన్ కమిటీ సభ్యులందరూ సొసైటీ యొక్క స్థితి గతులను తెలుసుకోవాలని, సొసైటీ ద్వారా రైతులకు అందించే ఎరువుల అమ్మకాలు, నిత్యవసర వస్తువులు అమ్మకాలు,దీర్ఘకాలిక రుణాలు, తదితర అంశాలపై దిశా దశ నిర్దేశించారు. ఈనెల 22వ తేదీన వేమగిరి, కడియం, మురమండ, కడియపులంక సొసైటీలకు,23వ తేదీన హుకుంపేట, రాజవోలు సొసైటీలకు, 24వ తేదీన కోలమూరు, కాతేరు, తొర్రేడు సొసైటీలకు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్,నున్న కృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, కురుకూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు పక్కదారి పట్టిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు కలెక్టర్



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 18** జిల్లాలో ఎరువులు పక్కదారి పట్టి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు ఖరీఫ్ వ్యవసాయ పనులు ఇంకా ముమ్మరంగా సాగుతున్న క్రమంలో ఎరువులు సమృద్ధిగా ఉన్నట్టు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమి స్తోందని వివరించారు. కిలో ఎరువు కూడా పక్కదారి పడడానికి వీల్లేదన్నారు. సాగు అవసరాల మేరకే ఎరువులు తీసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచిం చారు. ఎరువుల లెక్కలకు సంబంధించి భౌతికంగా ఆన్లైన్ రికార్డులతో లావా దేవీలు పారదర్శకంగా ఉండాలన్నారు యూరి యాతో పాటు, డీఏపీ, ఎంవోపీ, ఎస్. ఎస్.పి. కాంప్లెక్సు. ఎరువులు అందుబాటులోఉన్నాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే వాటిని వినియోగించాలని సూచిం చారు. నానో ఎరువుల వినియోగంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ వాయువ్య బంగా ళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుం డంగా బలపడే అవకాశం ఉందని మత్స్యకారులు సముద్రంపై వేటకు వెళ్లరా దని పల్లపు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వరదలు, వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. కోనసీమ జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఈదురు గాలులు, మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలు ఇంకా ఉన్నా యని వాతావరణ శాఖ సూచిం చిందన్నారు. ఈ మేరకు వర్షాల సహాయక చర్యల నిమిత్తం కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ చేశామని 08856బి 293104 ఇది 24 గంటలు పని చేస్తుందన్నారు. అలాగే ఆర్డీఓ కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పా టు చేసినట్లు తెలిపారు ప్రజలంతా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## ఏపీయూడబ్ల్యూజే 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఏపీయూడబ్ల్యుజె 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు ఎం శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ముందుగా ప్రెస్ క్లబ్ వద్ద ఎపియుడబ్ల్యుజే జెండా ఆవిష్కరించారు, అనంతరం స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు ఏపీయుడబ్ల్యుజే నాయకులు పండ్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమం వ్యవస్థాపకులు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోరి పనిచేయాలని అన్నారు. శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే తరఫున ఇటువంటి సేవా కార్యక్రమాలు గతంలో కూడా అనేకం చేశారని గుర్తు చేశారు. సమాజంలో నిరాశ్రయులైన వారికి తమ సంస్థ అండగా నిలబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే నిత్యం పోరాడుతుందని చెప్పారు. జర్నలిస్టులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడంలో ఏపీయూడబ్ల్యూజే ఎప్పుడు ముందుంటుందని అన్నారు.గత 68 ఏళ్లు యూనియన్ అందిస్తున్న సేవలను శ్రీరామమూర్తి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఎం.శ్రీనివాస రెడ్డి, కుడుపూడి పార్థ సారథి,కె. శ్రీనివాస్, ఫయాజ్,రమేష్ రాజా, పాలపర్తి శ్రీనివాస్,దుర్గా ప్రసాద్, సూరంపూడి వెంకట్రావు, గోపాలకృష్ణ, తుళ్ళి రాజగోపాల్,మధు, ఆకుల ఈశ్వర్, మోరంపూడి సోమరాజు, సత్యనారాయణ (ఫోటోగ్రాఫర్)తదితరులు పాల్గొన్నారు.

## బాలేపల్లి ఆధ్వర్యంలో ఓట్ చోర్-గద్ది చోడ్ కొవ్వొత్తుల ర్యాలీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఓట్ల దొంగ..గద్దె దిగాలి... అంటూ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక రాజమహేంద్రవరం ఎస్ కె వి టీ స్కూల్ నుండి నందం గణిరాజు సెంటర్ మీదుగా మీదుగా జాంపేట గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీ ధర్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ దారి పొడవున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బాలేపల్లి మురళీ మాట్లాడుతూ... దేశంలో బిజెపి పాలన నడుస్తున్నదని దానికి కారణం ఓట్లు చోరీ చేయడంలో మోడీ పాత్ర ఎక్కువగా ఉందని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎలక్షన్ కమిషన్ తగు విధమైన చర్యలు తీసుకొని దేశ ప్రజల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకే ఈ కొవ్వొత్తి ర్యాలీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నట్లు ఆయన అన్నారు. అందులో భాగంగానే తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల కొవ్వొత్తి ర్యాలీ చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలోని బిజెపి ఉండటం ఆంధ్ర రాష్ట్రంలో ఎలక్షన్ విధి విధానాలపై ఎలక్షన్ కమిటీ సరైన స్పందించాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని నేర్పాలని బాలేపల్లి మురళి కోరారు. కొవ్వొత్తి ర్యాలీ లో కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 18** స్థానిక పట్టణం చేపల మార్కెట్ లో నూతనంగా 34 లక్షలతో నిర్మించబోయే షెడ్డు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బండారు గోవింద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, భాస్కర్ల, ఆర్డీఎస్ ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, నల్లా సుబ్బారావు, బిజెపి పట్టణ అధ్యక్షులు అయ్యల భాస్కరరావు గోపరకొండ గంగన్న స్వామి కొండేటి జయలక్ష్మి బండి శ్రీనివాస్ చల్లా రామకృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డబ్బులు డిమాండ్ పై విచారణ చేయండి....

**అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్...**



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** ఉచితంగా సేవలు అందిస్తున్నామని చెప్పి అభాగ్యులైన నిరుపేదలైన దివ్యాంగుల వద్దనుండి డబ్బులు డిమాండ్ చేస్తున్న ఉమా మనోవికాస కేంద్రం ( కాకినాడ ) నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన దివ్యాంగుల సంక్షేమ శాఖ (ఉమ్మడి తూగో జిల్లా) సూపరింటెండెంట్ ఉండ్రాచలపు రాజు కు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరప గ్రామానికి చెందిన గొల్లపల్లి నరసింహమూర్తి కృత్రిమ కాలు అమర్చుకోవడానికి ఉమా మనోవికాస్ కేంద్రాన్ని సంప్రదించగా నిర్వాహకులు డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ కోరుతూ కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యేపంతం నానాజీ...



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద నియోజకవర్గం పరిధిలో ఏడుగురుకి సుమారు 3లక్షల 86 వేల 948 (3,86,948/–) రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు దాసిరెడ్డి కుమారి , పిల్లి అంత్రయ్య, పసుపులేటి రామకృష్ణ, ఇంజ రాపు చినలక్ష్మి, గరికిన సత్యవతి, గరికిన అమ్మోరియా,దెయ్యాల గీత ప్రకాష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా,ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఇప్పటి వరకు 1 కోటి 13 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు (ఎల్ ఓ సి)లతో కలిపి 105 మందికి అందించడం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తిపూడి ధర్మసత్రం పాలకవర్గ సభ్యుల నియామకం

### అధ్యక్షుడునిగా సోమరౌతు చంద్రమౌళికి అవకాశం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలోని శ్రీ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాణి బుచ్చి సీతయ్యమ్మ బహదూర్ ధర్మసత్రం వంశపారంపర్యత లేని పాలకవర్గంగా 9 మంది సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఈ నెల 13 న నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఆ వివరాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఒక ప్రకటనలో మీడియాకు సోమవారం వెల్లడించారు. అధికార ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో భాగస్వామ్య రాజకీయ పార్టీలైన తెలుగుదేశం నుంచి సోమరౌతు చంద్రమౌళి, గజ్జి వరలక్ష్మి, ఉమ్మి వనలక్ష్మి, చిత్రా శివభవాని, గవిరెడ్డి నాగలక్ష్మి, కామారెడ్డి కాశీ, జనసేన పార్టీ నుంచి దేవులపల్లి ఎన్వీఎస్ ప్రకాష్, పక్కుర్తి సతీష్, భారతీయ జనతా పార్టీ నుంచి పెండ్యాల బేబీని పాలకవర్గం సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. వీరిలో తెలుగు దేశం పార్టీ నుంచే అత్యధికంగా ఆరుగురు సభ్యులు ఉన్నారు. జనసేన నుంచి ఇద్దరికి, అలాగే మా.జ.పా. నుంచి ఒకరికి అవకాశం దక్కింది. అయితే మొత్తం 9 మంది సభ్యుల్లో అత్యధికంగా ఐదుగురు మహిళలకు అవకాశం దక్కగా పురుషులు మాత్రం నలుగురికి పరిమితం కావాల్సి వచ్చింది. వీరంతా పాలకవర్గం అధ్యక్షుడుని ఎన్నుకోవాల్సి ఉంది. ఈ వంశపారంపర్యత లేని ధర్మకర్తల పాలక మండలి సభ్యులు పదవీ ప్రమాణం చేసినప్పటి నుంచి రెండు సంవత్సరాల కాలంపాటు పదవిలో ఉంటారు. ఐతే ఎమ్మెల్యే సత్యప్రభ సిఫార్సు మేరకు తెలుగుదేశం పార్టీకి చెందిన సోమరౌతు చంద్రమౌళిని ధర్మకర్తల మండలి అధ్యక్షుడుగా మిగతా సభ్యులు ఎన్నుకో నున్నారు. సోమరౌతు చంద్రమౌళి బలరాంపురం నకు చెందిన తెలుగు దేశం పార్టీ క్రియాశీలక నాయకుడు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పూర్వ సమన్వయకర్త, దివంగత నేత వరుపుల రాజాకు చంద్రమౌళి అత్యంత సన్నిహితుడు. ఇష్టుడు కావడం విశేషం. పార్టీకి చంద్రమౌళి అందించిన విశేషం సేవలను అందించినందుకు కృతజ్ఞతగా ఈయనకు అధ్యక్ష పదవిని కట్టబెట్టి పార్టీ తన రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ 9 మంది సభ్యుల్లోనూ చంద్రమౌళి ఈ ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవికి సమర్థుడని పార్టీ భావిస్తోంది. అయితే ఈ ధర్మకర్తల మండలి సభ్యుల పదవుల భర్తీకి ప్రభుత్వం ఎప్పుడు ప్రకటన జారీ చేసింది, ఎప్పుడు దరఖాస్తులను స్వీకరించింది, ఏయే అర్హతల ప్రాతిపదికన ప్రభుత్వం ఈ నియామకం చేపట్టిందన్న వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్థానికంగా అందుబాటులో లేనందున, ఆమె స్థానికేతర పర్యటన ముగించుకుని నియోజకవర్గానికి తిరిగి వచ్చిన పిమ్మట వీలైనంత త్వరగా ఈ ధర్మకర్తల మండలి సభ్యుల పదవుల ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులు, సిఫార్సుతో తనకు అధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్టు సోమరౌతు చంద్రమౌళికి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## మార్వాడి గో బ్యాక్ ఉద్యమమా...

**హైదరాబాద్ :** మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగా ఊపందుకుంటోంది. అయితే దీనిని రాజకీయ ఉద్యమంగా కొందరు కొట్టిపారేస్తున్నారు. బీజేపీకి అండగా నిలిచే మార్వాడీలను అణిచివేసేందుకు ఈ ఉద్యమం పుట్టిందని బీజేపీ ఆరోపిస్తుండగా, మరొకవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కూడా మార్వాడీ గో బ్యాక్ ఉద్యమానానికి అండగా నిలుస్తుండటంతో దీనికి రాజకీయ రంగు పులుముకుంది. ఈ ఉద్యమం పురుడు పోసుకోవడానికి ప్రధాన కారణం ఒక మార్వాడీ తన కారును తీయమని అడిగిన తెలంగాణ యువకుడిని చితకబాదడంతోనే తలెత్తిందని చెబుతున్నారు. ఎక్కడి నుంచో ఇక్కడకు బతకడానికి వచ్చిన వారు దాడులకు దిగుతున్నారంటూ తొలుత సోషల్ మీడియాలో మొదలయిన ఉద్యమం తర్వాత వీధుల్లోకి చేరింది. మార్వాడీలు ఇక్కడకు వచ్చి వ్యాపారాలు చేయడమే కాకుండా ఇక్కడి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ప్రధానంగా కొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఈ నెల 18వ తేదీన ఆమనగల్లు బంద్ కు తొలుత పిలుపునిచ్చినప్పటికీ దానిని వాయిదా వేసుకున్నారు. మార్వాడీ సంఘాల నేతలతో చర్చలున్నందున బంద్ ను వాయిదా వేయనున్నట్లు ప్రకటించారు. అయితే మార్వాడీలు వ్యాపారాలు చేసుకుంటూ బతకవచ్చని, అదే సమయంలో ఉపాధి అవకాశాలు స్థానికులకు కల్పించాలని, వారు కనీసం జీఎస్టీ, రాష్ట్ర పన్నులు కూడ చెల్లించడం లేదని, ఆన్ లైన్ నగదు లావాదేవీలను వారు అనుమతించడం లేదని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తుంది.మరొకవైపు బీజేపీ నేతలు దీనిని ఖండిస్తున్నారు. మార్వాడీలను బీజేపీకి దూరం చేయడానికే ఈ రకమైన ఉద్యమాన్ని తెరమీదకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీసుకువచ్చాయని ఆయన ఆరోపించారు. మార్వాడీలు రాష్ట్రానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. పెట్టుబడులు తెచ్చే వారిని తరిమేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు మార్వాడీల వైఖరిని వ్యతిరేకిస్తూ గోరటి రమేష్ పాటపాడటంతో అతని అరెస్ట్ మరింత ఉద్రిక్తతకు దారితీసింది. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణలోని ప్రధాన నగరాల్లో మార్వాడీలు వ్యాపారాలు చేసుకుంటున్నారని, వారికి రాజకీయం అంటగడితే ఎలా అని కమలనాధులు ప్రశ్నిస్తున్నారు. భారత్ లో ఎక్కడైనా జీవించే హక్కు అందరికీ ఉంటుందని వాదిస్తున్నారు.మార్వాడీ గో బ్యాక్ ఉద్యమాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వెనకుండి నడిపిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తాము కూడా రోహింగ్యాలు గో బ్యాక్ నినాదాన్ని అందుకుంటామని, వారిని కూడా తెలంగాణ నుంచి ప్రభుత్వం పంపించి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు ఎవరూ మార్వాడీ గో బ్యాక్ ఉద్యమంపై స్పందించడం లేదు. అలాగే బీఆర్ఎస్ అగ్ర నేతలు కూడా ఈ ఉద్యమానికి దూరంగా ఉన్నారు. కేవలం ఆ రెండు పార్టీల క్యాడర్ పాల్గొంటే అది స్థానిక అంశాలకు సంబంధించిందని ఆ పార్టీలు వాదిస్తున్నాయి. మొత్తం మీద తెలంగాణలో మరొక ఉద్యమం ఎన్నికలకు ఇన్నేళ్లకు ముందు రూపుదిద్దుకోవడం రాజకీయంగా ఎవరికి లాభమో తెలియదు కానీ.. క్షేమకరం కాదని పలువురు తెలంగాణ సామాజికవేత్తలు అంటున్నారు

## కలెక్టర్ ఆదేశాలతో మస్కట్ నుంచి స్వగ్రామానికి చేరిన మహిళ



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 18:** మస్కట్ దేశం నందు నకిలీ ఏజెంట్ చేతిలో చిక్కు కున్న స్థానిక మండల పరిధి లోని వడ్డీ గూడెం కు చెందిన బొంతు సుహాసిని(31) ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టుందని, ఆమె భర్త బొంతు కొండలరావు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఆశ్రయించి స్వదేశానికి తన భార్యను సురక్షితంగా తీసుకురావాలన్న విన్న పంపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెంటనే జిల్లా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కె మాధవిని భార త విదేశీయ రాయబార సంస్థ ద్వారా సంప్రదింపులు జరిపి స్వదేశానికి తీసుకుని రావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నోడల్ అధికారి కె మాధవి మాట్లాడుతూ బొంతు సుహాసిని మస్కట్లో చిక్కకుందని. అక్కడ అధిక ఒత్తిడి మరియు మస్కట్లో పని కల్పించిన యజమాని వారు కొట్టడం,తిట్టడం తో తనను రక్షించి స్వదేశానికి తీసుకురావాలంటూ విల పిస్తూ భర్తకు విషాద విషయాన్ని తెలిపింద న్నారు. ఒక నకిలీ ఏజెంట్ ఈ ఏడాది మార్చి నెలలో ఉపాధి నిమిత్తం బొంతు సుహాసిని ని మస్కట్ పంపించి. అక్కడ ఉద్యోగంలో చేర్చినప్పటి నుంచి పనిని కల్పించిన యాజ మానులు సుహాసిని కి తిండి సక్రమంగా పెట్ట కుండా చిత్ర హింసలకు గురి చేస్తున్నట్లు వాపోయింద న్నారు. బొంతు కొండలరావు విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కే సి ఎం అధికా రులు నకిలీ ఏజెంటు మరి యు మస్కట్ అధికా రులతో సంప్రదింపులు జరిపి నిజంగానే నానా ఇబ్బందులు ఎదుర్కొం టుందన్న విషయాన్ని తెలుసుకొని భారత విదేశీ రాయబార మంత్రిత్వ శాఖ సహకారంతో తిరిగి రప్పించే ఏర్పాట్లు చేపట్టి స్వదేశానికి సురక్షితంగా చేర్చడం జరి గిందని నోడల్ అధికారి మరియు డిఆర్ఓ కే మా ధవి సమన్వయ అధికారి జి రమేష్. తెలిపారు

## కలెక్టరేట్లో విద్యార్థిని, విద్యార్థులకు, ప్రోత్సాహంగా బ్యాగులు పంపిణీ చేసిన కలెక్టర్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూలై 18:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రజల హృద య ఆరోగ్యంపై పొగాకు ప్రభావంపై దృష్టి సారిస్తుం దని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. జూలై ఒకటో తేదీ నుండి 21వ తేదీ వరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో పొగాకు వ్యతిరేకతపై విద్యార్థులకు అవగాహన కల్పించి సంతకాలు సేకరిం చినందుకు గాను ప్రతి మం డలానికి ముగ్గురు విద్యార్థు లకు ప్రోత్సాహంగా బ్యాగు లను సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు పంపిణీ చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ పొగాకు హృదయ సంబంధ వ్యాధులకు ఎలా దారి తీస్తుందో అవగాహన కల్పించి పొగాకు వాడకాన్ని మానేయాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయడం పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం' పొగాకు వాడకానికి వ్యతి రేకంగా సంతకాల ప్రచా రంలో గణనీయమైన సంఖ్యలో ప్రజలు పాల్గొని వ్యతిరేకత వ్యక్తం చేస్తూ సంతకాలు చేశారన్నారు పొగాకు వ్యతిరేక సంతకం ప్రచారం అంటే, పొగాకు వినియోగాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలందరూ సంతకాలు చేసి తమ మద్దతును తెలిపే ఒక వినూత్న ప్రచార కార్యక్రమమన్నారు.పొగాకు వ్యతిరేక సంతకం ప్రచారం, పొగాకు వాడకం వల్ల కలిగే హాని గురించి ప్రజలకు అవ గాహన కల్పించి పొగాకు వాడకాన్ని నిరోధించాలన్నా రు. ఈ సంతకాలు ప్రభు త్వాలకు, ఆరోగ్య సంస్థలకు పంపబడతాయని తద్వారా పొగాకు నియంత్రణ చర్యల కు మద్దతు లభిస్తుందన్నా రు. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి పొగాకు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడానికి అనేక కార్యక్ర మాలు చేపట్టారన్నారు.ఈ ప్రచారాలు పొగాకు వ్యతిరే క ఉద్యమానికి బలం చేకూరుస్తాయనీ, పొగాకు రహిత సమాజాన్ని నిర్మిం చడంలో సహాయ పడతా యన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఎం దుర్గారావు దొర,ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం సుమలత ఎన్ టి ఎన్ టి సి పి సోషల్ వర్కర్ కే ప్రమీల తదితరులు పాల్గొ న్నారు.

## స్పందన అర్జీ పరిష్కార వేదికలో 135 అర్జీలు స్వీకరించిన కలెక్టర్



**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 18:** ప్రజల నుండి అందిన అర్జీ లకు నాణ్యమైన పరిష్కార మార్గాలు నూటికి నూరు శాతం చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుండి సుమారుగా 135 అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, డిఆర్ఓ కే మాధవి లు స్వీక రించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారుల విజ్ఞప్తు లను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయా లన్నారు. అర్జీల పెండింగు గడువు దాటిన అర్జీలు లేకుండా రీఓపెనింగ్ ఆస్కారం లేకుండా అర్జీదారుల పూర్తిగా సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమ స్యల పరిష్కర వేదికకు వచ్చే వినతులను అధికా రులు ఎప్పటికప్పుడు లాగిన్లో పరిశీలించి పరిష్క రించాలన్నారు. రీఓపెన్ కేసులను కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని, గడువులోగా వినతులకు సమాదానాలు పంపాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి ఫిర్యాదులను స్వీకరిం చడం జరిగిందన్నారు. ఫిర్యా దులు పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు లాగిన్ లో పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. అర్జీదార్ల సమస్యల పరి ష్కారంలో క్షేత్రస్థాయిలోకి వెళ్ళి పరిశీలన చేయాల న్నారు. మండల, డివిజన్ స్థాయిలో స్వీకరించ బడిన ఫిర్యాదుల పరిష్కారంలో సరైన జవాబుదారితనంతో ఉండాలన్నారు. పరిష్కరించిన అనంతరం సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారు ధృవీక రించబడిన అనం తరం ఫిర్యాదులను ముగించా లని అధికారులకు సూచిం చారు. అలా చేయడం వలన సంబంధిత శాఖల అధికారులకు మండల స్థాయిలో జరిగే ఫిర్యా దులపై పూర్తి అవగాహన, వారు ఇచ్చిన ఎండాస్మెంటుపై స్పష్టత తెలుస్తుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీ ల పరిష్కారంలో నాణ్యత కనబరచాలన్నారు. అర్జీలు రీఓపెన్ లేకుండా శ్రద్ధ వహిం చాలన్నారు. అర్జీల పరి ష్కారంలో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి మధుసూదన్, డీఎస్ఓ ఏ ఉదయ భాస్కర్, ఎస్ డి సి పి కృష్ణమూర్తి, డి ఎల్ డి వో రాజేశ్వరరావు జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కాలుష్య రహితంగా జిల్లాలో గణేశ్ ఉత్సవాల నిర్వహణకు చర్యలు

**పర్యావరణానికి హాని లేకుండా మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా ఉత్సవ కమిటీలు అవగాహన కల్పించాలి.....**

**వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో వినాయక చవితి వేడుకలను విజయవంతం చేయాలి..**

**జేసీ రాహుల్ మీనా....**



**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 05 వరకు జరిగే వినాయక చవితి ఉత్సవాలు కాలుష్య రహితంగా జరుపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారుల ను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో వినాయక చవితి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాల నిర్వహణపై జేసీ రాహుల్ మీనా అధ్యక్షతన రెవిన్యూ, మున్సిపల్, పోలీస్, కాలుష్య నియంత్రణ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పంచాయతీ, మత్స్యశాఖ, కాకినాడ నగర గణేశ్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ట, వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని ఘాట్ ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా జేసీ సమీక్షించారు. జిల్లాలో వినాయక చవితి వేడుకలు విజయవంతంగా జరిగేందుకు గణేష్ ఉత్సవ సమితి కమిటీలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతు ఈ నెల 27న వినాయక చవితి పర్వదినాన్ని కాలుష్య రహితంగా నిర్వహించుకునేలా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణానికి హాని కలవకుండా శాంతియుతంగా జరుపుకునేలా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉత్సవ కమిటీలు, శాంతి సంఘాల వారిచే సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. విగ్రహాల తయారీకి రసాయనాలను రంగులను వాడకుండా సహజసిద్ధమైన రంగులను వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్టించేలా ఉత్సవ కమిటీలు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు . నవరాత్రులకు గణేశ్ మందిరాలు రోడ్లపై విగ్రహాలను ప్రతిష్టించ కుండా చూడాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో గణేష్ మందిరాలు ఏర్పాటుకు రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు, విద్యుత్, అగ్నిమాపక శాఖలో నుంచి అనుమతి తప్పనిసరి అన్నారు. గణేష్ ఉత్సవాల్లో బాణాసంచా కాల్చడం నియంత్రించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. సాధ్యమైనంత వరకు శబ్ద కాలుష్యం, జల కాలుష్యాన్ని తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గణేష్ ఉత్సవ మందిరాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు వినాయక చవితి ఉత్సవాలు, 6, 7 తేదీల్లో నిమజ్జన కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛిత సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. నిమజ్జనానికి ముందు..నిమజ్జనం తర్వాత నీటి కాలుష్య శాతాన్ని కాలుష్య నియంత్రణ మండలి పరీక్షించాలని ఆదేశించారు. ఘాట్ల వద్ద స్టేజ్, తాగునీరు, విద్యుత్తు, బారికేడిరగ్, హైడ్రాలిక్ క్రేన్లు, ఎల్ఈడి లైటింగ్, ఫ్లడ్ లైట్లు, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం, స్టేజి నిర్మాణాలు మొదలైన ఏర్పాట్లను చేయాలని జేసీ తెలిపారు. వినాయకచవితి పర్వదినం తొలిరోజు నుంచే ఘాట్ల వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలన్నారు. ఎందుకు అధికారులు ముందుగానే సంయుక్తంగా ఆయా ఘాట్లను తనిఖీ చేయాలన్నారు. సామూహిక నిమజ్జనం చేయడానికి ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం వున్నందున అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎక్కువ కెపాసిటీ గల క్రేన్లను ఘాట్ల వద్ద అందుబాటులో వుంచాలని ఆదేశించారు. నిమజ్జనం సమయంలో పూజ సామాగ్రి, ఇతర ఆచార పరికరాలను కాల్చకుండా చూడాలన్నారు. ఘాట్ల వద్ద ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిమజ్జనం రోజుల్లో ఊరేగింపులకు సంబంధిత పోలీస్ అధికారుల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే రోజు, తీసుకువెళ్లే రూట్ వంటి వివరాలు ముందుగానే అధికారులకు తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. ఒకే రోజు అధిక నిమజ్జనాలు జరగకుండా స్లాట్ పద్ధతిలో నిమజ్జనం చేసుకునేలా చూడాలన్నారు. నిమజ్జనానికి విగ్రహాలు తరలించే మార్గల్లో విద్యుత్ తీగలు విగ్రహాలకు అడ్డురాకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను జేసీ ఆదేశించారు. ఘాట్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా గజ ఈతగాళ్లను, పడవలను అందుబాటులో ఉంచాలని ఫైర్, మత్స్యశాఖ అధికారులకు సూచించారు. నగరంలో విగ్రహాల నిమజ్జనం సమయంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఘాట్ల వద్ద వైద్యారోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. అనుకూలకను బట్టి అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. నగర గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అధికారులకు దృష్టికి తీసుకువచ్చిన అంశాలను పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డీఎంహెచ్ఓ డా.జె. నరసింహ నాయక్, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ వెంకట రావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎంఆర్ఎస్. శంకరరావు, మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, జిల్లా అగ్నిమాపక అధికారి సుబ్బారావు, కాకినాడ నగర గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు దూసర్లపూడి రమణ రాజు, యామినీ రెడ్డి మాలకొండయ్య, దువ్వూరి సుబ్రహ్మణ్యం, రంబాల వెంకటేశ్వరరావు, పోలీస్, ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వానలతో అతలాకుతలం



**హైదరాబాద్ :** వాతావరణశాఖ ముందుగా హెచ్చరించినట్లే తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో పలు జిల్లాలలో లోతట్టు ప్రాంతాలు జలమయ మైయ్యాయి. పంటలను వరద నీరు ముంచెత్తింది. వాగులు ,వంకలు ఉప్పొంగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా మద్నూర్, డింగ్లీ , రామారెడ్డి మండలాల్లో కుండపోత వర్షాలకు శ్రీరామ్ సాగర్, నిజాం సాగర్ లకు భారీగా వరద పోటెత్తింది. రామారెడ్డి మండలంలోని లింగంపేట వద్ద పుల్కం వాగు, కాసుమత్త వాగులు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.మద్నూర్ ,డోంగ్లీ మండాల్లో వర్షం దంచికొట్టడంతో నింబూర్ వాడి గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. నింబూర్ నుండి నింబూర్ వాడి మద్య వాగులు రహదారులను ముంచెత్తడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాల ప్రభావంతో పది ఇళ్లు కూలాయి. నిజామాబాద్ జిల్లాలో వందకు పైగా చెరువులు నిండలుగా మారాయి. నిజామాబాద్, కామారెడ్డి కలక్టరేట్ లో వరద సహాయం కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పోలీసులు పహారా కాస్తున్నారు.

### భద్రాద్రి, ములుగు జిల్లాల్లో రెడ్ అలర్ట్

ఇదిలా ఉండే భద్రాద్రి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో రెడ్ అలెర్ట్ ప్రకటించింది వా?తావరణశాఖ.భూపాలపల్లి జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉండటంతో ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. సంగారెడ్డి, మంచిర్యాల, ఖమ్మం, నిర్మల్, ఆది?లాబాద్, హనుమకొండ, వరంగల్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.కామారెడ్డి జిల్లా శెట్లూరు వాగుకు వరద పోటెత్తడంతో వాగులో చిక్కుకున్న ఐదుగురు గొర్రెల కాపురులలో ముగ్గురుని అతి కష్టంమీద రక్షించగలిగారు రెస్క్యూటీమ్. వాగు దాటే పరిస్దితి లేక 500కు పైగా గొర్రెలు వరద ప్రవాహం మధ్య చిక్కుకుపోయాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి శెట్లూరు వాగుకు వరద ఉధృతికొనసాగుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

### బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

వాయివ్య బంగాళాఖాతంలో తాజా మరో అల్పపీడనం ఏర్పడంతో తెలంగాణపై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రేపు వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో వర్షాల ప్రభావంతో పలు చోట్ల రోడ్లు కొట్టకుపోయాయి. కొమరంభీం జిల్లా సిర్పూర్ మండలంలో వార్ధా నది ఉప్పొంగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలొ? సైతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మహబూబాద్ జిల్లాలో వరదల ప్రభావంతో ప్రాణనష్టం సంభవించింది. గంగారం మండలంలోని ఏడుపాముల జలపాతంలో ఓ యువకుడు గల్లంతైయ్యాడు. ఖమ్మం మున్నేరు వరద ఉద్రుతి పెరుగుతోంది. మున్నేరు పరివాహక ప్రాంతాలల్లో రెడ్ అలెర్ట్ జారీ చేశారు అధికారులు.

### గిరిజన గ్రామాలకు నిలిచిన రాకపోకలు

ములుగు జిల్లాలలో భారీ వర్షాల ప్రభావంతో జన జీవనం స్తంభించింది. అత్యవసర పరిస్దితిని విధించిన కలెక్టర్, స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. జంపన్న వాగు పొంగిపొర్లడంతో మేడారం పరిసర ప్రాంతాల్లో అనేక గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులకు సెలవులు రద్దు చేయడంతోపాటు ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగకుండా చూడాలంటూ మంత్రి ఆదేశించారు. మంగపేట, కమలాపూర్ లో పలు కాలనీలను వరద ముంచెత్తింది.పొదుమూరు కాలనీ జలదిగ్బందంలో చిక్కుకుంది. ఈ ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు.

# వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు పాపన్న గౌడ్

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల :** తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కొనియాడారు.సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు గొల్లపల్లి రోడ్డు చౌరస్తా లో ఆయన జయంతి వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూగొప్ప వారి సేవలు స్మరించుకోవడం ద్వారా నేటి యువకులకు వారి ఆశయాలు,వారి జీవనం ఆదర్శంగా ఉంటాయిన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుందని ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద సైతం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిజర్వేషన్ అమలుకు ధర్నా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కూడా గౌడ కులవృత్తి రక్షణకై కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఇది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు.గొల్లపెల్లి చౌరస్తాకు సర్వాయి పాపన్న చౌరస్తాగా నామకరణం చేయడం జరిగిందని అన్నారు అన్ని వర్గాల అభ్యున్నతికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు,మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మెన్,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,గౌడ సంఘం సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్**

**అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**

**జగిత్యాల :** వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని సర్వాయి పాపన్న కూలదోసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసి బహుజనులకు రాజ్యాధికారం కావాలని రాజకీయ చైతన్యాన్ని పరిచయం చేశాడన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీవోలు మధుసుధన్, శ్రీనివాస్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

**అదిలాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబుని ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. మరోపక్క జిల్లాలోనీ బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. కాగజ్ నగర్ లో పలువురిని అరెస్టు చేసి కేరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు భూములు సాగు చేసే రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రశ్నించే గొంతును ప్రజలకు మద్దతుగా నేడు కాగజ్ నగర్ అటవీ డివిజన్ కార్యాలయం ముట్టడికి ఎమ్మెల్యే హరీష్ బాబు పిలుపునివ్వడంతో నేడు సోమవారం ఉదయం 5 గంటలకు అరెస్ట్ చేసి కెరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బిజెపి నాయకులు అన్నారు. అరెస్టైన వారిలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు దోని శ్రీశైలం, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యక్రమ కోఆర్డినేటర్ గోలెం వెంకటేశం, బిజెపి సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయకులు సిందం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా జిల్లా కౌన్సిల్ సభ్యులు వికాస్ గారామి పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్ తదితరులు ఉన్నారు.కాగజ్‌నగర్ అటవిశాఖ కార్యాలయం ముట్టడికి బీజేపి పిలుపు నివ్వడంతో పోలీసులు సోమవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు బీజేపి నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబును హౌజ్ అరెస్ట్ చేశారు. కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ముట్టడికి వస్తున్న మహిళలు, యువకులు, గ్రామస్తులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు చేసే దమనకాండకు ఎమ్మెల్సీ దండే విఠల్ వత్తాసు పలుకుతూ బీజేపి నేతలను అరెస్ట్ చేయించడం తీవ్రంగా ఖండించారు ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు. ఎమ్మెల్సీ దండే విఠల్ ఒకసారి ఇటుకలపహాడ్ గ్రామానికి వెళ్లి చూడండి, ప్రజలు మీపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో తెలుస్తుంది. వారికి నిలువనీడ లేక, బతుకు దేరువు కష్టమై గ్రామాన్ని వదిలే పరిస్థితి నెలకొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పోడు పట్టాలు ఇస్తామని చెప్పలేదా?" అని ప్రశ్నించారు. అలాగే, "జీవో నెం.49 తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై కాంగ్రెస్ నేతలు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు రాంచందర్ కి ఇక్కడి పరిస్థితులు వివరించామని వారి అనుమతితో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇటుకలపహాడ్ సమస్యలను పరిష్కరించామని చెబుతున్న అధికారులపై మండిపడుతూ ? "అక్కడ మూడు వందల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. ఊరు వదిలి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అటవిశాఖ అధికారులు అత్యుత్సాహంగా ప్రదర్శిస్తున్నారు. పోడు రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం" అని ప్రకటించారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసన తెలపడం హక్కు. కానీ ప్రజలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం అన్యాయం అని తీవ్రంగా విమర్శించారు.

## రామాంతాపూర్ ఘటన

## బాధితులకు అండగా ఉంటామన్న ప్రభుత్వం

**హైదరాబాద్ :** నగరంలోని రామాంతాపూర్‌లో కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకల్లో కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతుల సంఖ్య ఆరుకు చేరుకుంది. రథానికి కరెంట్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. రామాంతాపూర్ ఘటనలో మృతుల కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం గాంధీ ఆసుపత్రికి వెళ్లిన శ్రీధర్ బాబు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రామంతాపూర్ ప్రాంతంలో జరిగిన విద్యుత్ షాక్ ఘటనపై రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు. సోమవారం ఉదయం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. సీఎండీ ముషారఫ్ స్థానికులతో మాట్లాడి, ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు సేకరించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన, అక్కడి పరిస్థితులు చూసి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే. చాలా రోజులుగా విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా, ఎలక్ట్రిక్ పోల్స్ హఠాత్తుగా పడిపోతున్నాయని ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేశాం. కానీ ఎవరూ పట్టించుకోలేదు. ఆ నిర్లక్ష్యమే ఇవాళ అయిదుగురు ప్రాణాలను బలితీసుకుంది," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామంతపూర్ వాసులు సీఎండీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మేలుకోవాలి," అంటూ బాధితులు, స్థానికులు వాపోయారు.వీటితో పాటు ఆయా ప్రాంతాల్లో ఉండే ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఎలక్ట్రిక్ స్టాండ్లు, పలుచనైన పోల్‌లు వంటి సమస్యలను సీఎండీకి చూపించారు. ఈ ప్రమాదం రాష్ట్రంలో విద్యుత్ శాఖ నిర్వహణపై తీవ్ర చర్చకు దారితీసింది.

### రథం లాగుతుంటే తగిలిన విద్యుత్ తీగలు

హైదరాబాద్‌లోని రామంతాపూర్ ఏరియా గోకులనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీకృష్ణాష్టమి వేడుకలు ముగింపు సందర్భంగా నిర్వహించిన రథయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. ఊరేగింపు చేస్తున్న రథం విద్యుత్ తీగలకు తాకడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ వచ్చింది. ఈ ఘటనలో ఐదుగురు భక్తులు కృష్ణయాదవ్ (21), రాజేంద్రరెడ్డి (45), సురేశ్ యాదవ్ (34), రుద్రవికాస్ (39), శ్రీకాంత్‌రెడ్డి (35) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గణేష్ అనే వ్యక్తి చనిపోవడంతో షార్ట్ సర్క్యూట్ తో మృతిచెందిన వారి సంఖ్య ఆరుకు చేరింది.

## జాతీయ జెండాను అవమానించిన మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలి

**మొయినాబాద్ :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో జాతీయ జెండాను అవమానపరచడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండిచారు. దీనికి కారణమైన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మోహిన్దిన్ వెంటనే సస్పెండ్ చేయాలని మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నాకు దిగారు. కమిషనర్ డౌన్ డౌన్ భారత దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే, ఏక్ దో తీన్ చార్ కమిషనర్ ను లాత్ మార్ , అంటూ నినాదాలు చేసారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే అన్నారు. ప్రభుత్వ అధికారిగా పని చేస్తూ జాతీయ జెండాను అవమానపరచడం చాలా సిగ్గుచేటు. బాధాకరమైన విషయమని ఇలాంటి వ్యక్తులను వెంటనే నిధుల నుండి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు భారతదేశంలో పుట్టి ప్రభుత్వ అధికారి జాతీయ జెండాను అవమాన పరుస్తూ 12 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయ కపోవడం అవమానించడమే అని అన్నారు. జాతీయ జెండాను ఆఫ్టాల్ జెండా అని ఎలా సంబోధిస్తారు రని నిలదీసారు. ఈ దేశంలో పుట్టి ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న కమిషనర్ అహంకార ధోరణికి ఇది నిదర్శనం అని బిజెపి నాయకులు మండిపడ్డారు . స్వతంత్ర దినోత్సవం నాడు జరిగిన ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలోపెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## తొమ్మిదిమందిపై కుక్కల దాడి

### అందుబాటులో లేని మందులు, ఇంజెక్షన్లు

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పరిగిలోని ఖాన్ కాలనీ మార్కెట్ యార్డులో 9 మందిపై దాడి చేసిన వీధి కుక్కలు దాడి చేసాయి.పాదాలను, పిక్కలను కుక్కలు పట్టి పీకాయి.బాధితులంతా హుటాహుటిన హాస్పిటల్ కి వెళ్లారు.అయితే, హాస్పిటల్ లో కుక్కకాటుకి మందు అందుబాటులో లేకపోవడంతో,బాధితులు,తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది ని,బాధిత రోగులపై నిర్లక్ష్యన్గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

బిజినెస్ వాయిస్

# గృహ రుణగ్రహీతలకు ఏది ఉత్తమం?

గృహ రుణం తీసుకునేటప్పుడు రుణగ్రహీ తలు వడ్డీరేట్లపై వివేకంతో నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే లక్షల రూపాయల్లో నష్టపోవాల్సి ఉంటుంది. ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్, రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ గురించి మీకు తెలుసా? వాటి మధ్య తేడాలు? ఏది లాభమో పరిశీలిస్తే.. రుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్ అంటే.. మీరు తీసుకున్న మొత్తం రుణంపై ఎంచుకున్న కాలపరిమితి అంతా వడ్డీరేటు ఒకేలా ఉంటుంది. ఏ రకంగానూ ఇందులో మార్పుండదు. ఫలితంగా మీ నెలవారీ ఈఎంఐలు రుణం ఆరంభంలో ఎలా ఉంటాయో.. రుణం ఆఖర్లో కూడా అలాగే ఉంటాయి. ఇందులో వడ్డీని రుణగ్రహీతలు అధికంగా చేయాల్సి వస్తుంది. రుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో ఈఎంఐ ఎంత? ఉంటుంది అన్నది ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్‌లోనూ చూసుకోవచ్చు.

**రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ అంటే?**

తీసుకున్న రుణంలో నెలనెలా చెల్లించగా మిగిలిన అసలు రుణ మొత్తాల ఆధారంగానే వడ్డీని ఈ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ విధానంలో లెక్కిస్తారు. అంటే ప్రతీ నెలా వడ్డీ మొత్తాలు తగ్గుతూపోతాయన్నమాట. ఒకవేళ బ్యాంక్ తమ వడ్డీరేట్లకు కోత పెడితే మీ ఈఎంఐలు సైతం తగ్గుతాయి. లేదా కాలపరిమితి తగ్గుతుంది. దీనివల్ల రుణగ్రహీతపై చాలాచాలా వడ్డీభారం దిగొస్తుంది. ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్ ద్వారా పరిశీలించవచ్చు.

**ఉదాహరణ..**

సురేశ్, మహేశ్ వేర్వేరుగా రూ.15 లక్షల గృహ రుణాన్ని 8.5




శాతం వార్షిక వడ్డీరేటుకు 25 ఏండ్ల కాలపరిమితితో తీసుకున్నారు. అయితే సురేశ్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్‌ను ఎంచుకున్నాడు. కానీ మహేశ్ ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో తీసుకున్నాడు. దీంతో సురేశ్ ఈఎంఐ రూ.12,078గా, రుణంపై చెల్లించే వడ్డీ రూ.21,23,522గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.36,23,522 చెల్లించాల్సి వస్తున్నది. అయితే మహేశ్ ఈఎంఐ రూ.15,625గా, వడ్డీ రూ.31,87,500గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.46,87,500 చెల్లించాల్సి వస్తున్నది. దీంతో రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్‌ను ఎంచుకోవడం వల్ల సురేశ్‌కు ఇంటి రుణంపై రూ.10,63,978 మేర వడ్డీ భారం తగ్గినట్టవుతున్నది.

## టెక్ దిగ్గజం కొత్త రూల్.. జనవరి నుంచే అమలు!



ప్రముఖ టెక్ కంపెనీలలో ఒకటైన.. మైక్రోసాఫ్ట్ తన హైబ్రిడ్ పని నియమాలను మరింత కఠినతరం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఉద్యోగులు ఎక్కువ సమయం ఆఫీసులో ఉండాలని.. వారానికి మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని చెబుతోంది. ఈ రూల్ జనవరి నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి ఉద్యోగులు ఆఫీసుకు రప్పించడానికి.. మైక్రోసాఫ్ట్ అన్ని ఏర్పాట్లను చేస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను కంపెనీ సెప్టెంబర్‌లో విడుదల చేసే అవకాశం ఉంది. 2020 చివర నుంచి సౌకర్యవంతమైన పని జీవితాన్ని అందించిన మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు కొంత కఠినంగా వ్యవహరిస్తోంది. వర్క్ ఫ్రమ్ హోమ్ పాలసీ అమలు చేసిన తరువాత చాలామంది ఇంటి నుంచి పనిచేయడానికే అలవాటు పడిపోయారు. అయితే ఈ విధానానికి స్వస్తి చెప్పడానికి కంపెనీ తగిన ఏర్పాట్లను చేస్తోంది. ఇందులో భాగంగానే వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే కొత్త విధానం అమలు చేయడానికి సంకల్పించింది. చాలామంది ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి అలవాటు పడిపోవడం చేత.. మళ్ళీ ఆఫీసులకు రావాలంటే కొంత కష్టంగానే భావిస్తారు.

## టయోటా స్పెషల్ ఎడిషన్: 25.4 కిమీ/లీ మైలేజ్



ప్రముఖ వాహన తయారీ సంస్థ టయోటా.. దేశీయ మార్కెట్లో కొత్త 'క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్'ను రూ. 48.50 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో లాంచ్ చేసింది. కంపెనీ లాంచ్ చేసిన ఈ స్పెషల్ ఎడిషన్ స్పెషల్ యాక్సెసరీ కిట్‌తో లభిస్తుంది. కాబట్టి ఇది స్టాండర్డ్ మోడల్ కంటే కూడా చాలా కొత్తగా కనిపిస్తుంది. టయోటా క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్.. ఎమోషనల్ రెడ్, ప్లాటినం వైట్ పెర్ల్, సిమెంట్ గ్రే, ప్రెషియస్ మెటల్ %ఠ% డార్క్ బ్లూ మెటాలిక్ అనే కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. అయితే బానెట్, రూఫ్ వంటివి మ్యాట్ బ్లాక్ కలర్ పొందుతాయి. ఈ కారులోని 18 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ బ్లాక్-అవుట్ ఫినిషింగ్‌ను పొందుతాయి. క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్.. లోపలి భాగంలో యాంబియంట్ లైటింగ్, పుడిల్ లాంప్స్ వంటివి పొందుతుంది. 12 ఇంచెస్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టం, డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే, పవర్డ్ అండ్ వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జర్, 3 జోన్ క్లైమేట్ కంట్రోల్, హెడ్స్ అప్ డిస్ప్లే వంటి వాటితో పాటు 9 స్పీకర్ జేబీఎల్ సౌండ్ సిస్టమ్ వంటివన్నీ కూడా ఈ స్పెషల్ ఎడిషన్లో ఉన్నాయి. టయోటా లాంచ్ చేసిన క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్ డిజైన్ పరంగా అప్డేట్ పొందినప్పటికీ.. యాంత్రికంగా ఎలాంటి మార్పులు పొందలేదు. కాబట్టి ఇందులో సాధారణ క్యామ్రీలోని 2.5 లీటర్ నాలుగు సిలిండర్స్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 187 హార్స్ పవర్, 221 న్యూటన్ మీటర్ టార్క్, ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 7.2 సెకన్లలోనే 0 నుంచి 100 కిమీ వరకు వేగవంతం అవుతుంది. ఇది లీటరుకు 25.4 కిమీ మైలేజ్ అందిస్తుంది. దీంతో ఈ కారు భారతదేశంలో అమ్మకానికి ఉన్న అత్యధిక మైలేజ్ కార్ల జాబితాలో ఒకటిగా మారింది.

## యూజ్డ్ కారు కొన్నారా?..బీమా మాటేంటి? ఇన్సూరెన్స్ ట్రాన్స్‌ఫర్‌ను తేలిగ్గా తీసుకోవద్దు

దేశంలో సెకండ్-హ్యాండ్ కార్ మార్కెట్ నానాటికీ పెరుగుతూపోతున్నది. ఒక్క గత ఏడాదే 54 లక్షలకుపైగా యూజ్డ్ కార్లు రీ సేల్ అయ్యా యి. 2024 మొత్తంగా అమ్ముడైన కొత్త కార్ల కంటే ఇవి ఎక్కువ కావడం గమనార్హం. 41 లక్షలుగానే ఉన్నాయి మరి. ధర తదితర అంశాలు ఈ ట్రెండ్‌కు కారణం. అయితే సెకండ్ హ్యాండ్‌లో కారును కొంటున్నారుగానీ.. చాలామంది ఈ సందర్భంగా ఒక్క విషయాన్ని తేలిగ్గా తీసుకుంటున్నారు. అదే బీమా పాలసీ బదిలీ.

బీమా బదిలీలో చర్చకు తావులేదు

మోటర్ వెహికిల్స్ చట్టం ప్రకారం.. కారును కొన్న తర్వాత 14 రోజుల్లోగా సదరు వాహనం ఓనర్‌షిప్ కొత్త ఓనర్‌కు తప్పక బదిలీ కావాల్సిందే. అయితే సంబంధిత ఇన్సూరెన్స్‌ను అప్‌డేట్ చేసుకోవడంలో ఆలస్యమైతే జరిమానాలు, ఇతరత్రా శిక్షల గురించి చట్టంలో స్పష్టత లేదు. కానీ పాత కారును కొన్నాక, దాని బీమా పాలసీని మన పేరు మీదకు మార్చుకోకపోతే.. ఓన్ డ్యామేజీ క్లెయిమ్ తిరస్కరణకు గురయ్యే వీలున్నది. ఇందుకు కారణం ఓనర్‌షిప్ సరిపోలకపోవడమే. కారు కొత్త ఓనర్ పేరు మీద ఉంటే.. ఆ కారు ఇన్సూరెన్స్ మాత్రం ఇంకా పాత ఓనర్ పేరు మీద



ఉండటమే ఇక్కడొచ్చిన సమస్య. దీంతో ప్రమాదం జరిగినప్పుడు కొత్త ఓనర్‌పైనే ఆ ఖర్చుల భారం పడే అవకాశాలున్నాయి. ఇక బీమా పాలసీ బదిలీ కాకపోతే కారును కొన్నవారితోపాటు అమ్మినవారికీ రిస్కేనని బీమా ఇండస్ట్రీ నిపుణులు చెప్తున్నారు. కారు ప్రమాదం బారినపడితే, ట్రాఫిక్ నిబంధనల్ని మీరితే ఉండే న్యాయపరమైన సవాళ్లను పాత ఓనర్ కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



సోమవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 676.09 పాయింట్లు లేదా 0.84 శాతం లాభంతో 81,273.75 వద్ద, నిఫ్టీ 245.65 పాయింట్లు లేదా 1.00 శాతం లాభంతో 24,876.95 వద్ద నిలిచాయి. పెన్నార్ ఇండస్ట్రీస్, లక్ష్మీ ఆర్గానిక్ ఇండస్ట్రీస్, ఇండస్ట్రీస్, సదరన్ పెట్రోకెమికల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, రవీందర్ హైట్స్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. ప్రీతి ఇంటర్నేషనల్, అగర్వాల్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, డేటామాటిక్స్ గ్లోబల్ సర్వీసెస్, ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్, వెంచర్స్ వంటి కంపెనీలు నష్టాలను చవిచూశాయి.

# వరల్డ్ కప్ బరిలో అమెరికా, టాంజానియా.. 16 జట్లలో ఫేవరెట్ ఎవరంటే..!

పురుషుల అండర్ -19 వరల్డ్ కప్ పోటీలకు అమెరికా అర్హత సాధించింది. క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శనతో ప్రపంచ కప్ బెర్తు సాధించింది యూఎస్ఏ. దాంతో, మెగా టోర్నీ బరిలో నిలిచిన జట్ల సంఖ్య 16కు చేరింది. రెండేళ్ల క్రితం టాప్-10లో నిలిచిన జట్లతో పాటు ఆతిథ్య జింబాబ్వే అర్హత సాధించింది. మిగతా ఆరు స్థానాలను క్వాలిఫయర్స్ విజేతలు సొంతం చేసుకున్నాయి. జింబాబ్వే, నమీబియా వేదికగా వచ్చే ఏడాది అండర్ -19 ప్రపంచ కప్ జరుగనుంది. గత ఎడిషన్ ఫైనల్ చేరిన భారత్, ఆస్ట్రేలియాతో పాటు ఇంగ్లండ్, ఐర్లాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్



నేరుగా అర్హత సాధించాయి. ఆసియా క్వాలిఫయర్‌లో మెరుగైన రన్‌రేటు కారణంగా అఫ్ఘనిస్థాన్, ఆఫ్రికా క్వాలిఫయర్‌లో నమీబియాను ఓడించిన టాంజానియా బెర్తు దక్కించుకున్నాయి. రౌండ్ రాబిన్ పద్ధతిలో నిర్వహించనున్న ఈ టోర్నీలో ఒక్కో దాంట్లో నాలుగు చొప్పున నాలుగు గ్రూప్‌లు ఉంటాయి. ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్‌లో ఆడిన జపాన్, స్కాట్లండ్ క్వాలిఫై అయ్యాయి. అమెరికా క్వాలిఫయర్స్‌లో కెనడా, బెర్ముడా, అర్జెంటీనాకు షాకిచ్చిన అమెరికా వరల్డ్ కప్ రేసులోకి దూసుకొచ్చింది. వరల్డ్ కప్ బరిలో ఉన్న జట్లు ఇవే.. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే, అఫ్గనిస్థాన్, జపాన్, స్కాట్లాండ్, టాంజానియా, యూఎస్ఏ.

## 'టీమిండియాలో అతడి కంటే మొనగాడెవడు.. ఆసియా కప్‌లో ఆడించండి'

టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ గురించి భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జట్టులో అతడి కంటే మొనగాడు మరొకరు లేరని.. ఆసియా కప్-2025 టోర్నమెంట్‌లో శ్రేయస్‌ను తప్పక ఆడించాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. కాగా సెప్టెంబరు 9- 28 మధ్య ఆసియా కప్ టీ20 టోర్నీ జరుగనుంది. ఈ క్రమంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి మంగళవారం జట్టును ప్రకటించే అవకాశం ఉంది. అయితే, ఈ జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవచ్చనే కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో కామెంటేటర్ ఆకాశ్ చోప్రా తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు.

టీమిండియాలో అతడి కంటే మొనగాడెవడు?

"శ్రేయస్ అయ్యర్ గురించి కచ్చితంగా చర్చ జరగాలి. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో మధ్య ఓవర్లలో శ్రేయస్ అయ్యర్ కంటే గొప్పగా ఆడిన మొనగాడు లేడు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడతాడు. కావాలనుకున్నపుడు బౌండరీలు బాదుతాడు. అంతేకాదు.. మరో ఎండ్‌లో ఉన్న బ్యాటర్‌గా ఒత్తిడి పడకుండా తానే అంతా చూసుకుంటాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్‌లోనూ శ్రేయస్ అదరగొట్టాడు. ఎన్నో అంచనాలు, ఒత్తిళ్ల నడుమ.. తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఐపీఎల్ ఆడాడు.

వాళ్లంతా అలాగే వచ్చారు కదా!

భారత టీ20 జట్టును ఐపీఎల్ ప్రదర్శనల ద్వారానే ఎంపిక చేస్తున్నారు కదా! వరుణ్ చక్రవర్తి, రింకూ సింగ్, హర్షిత్ రాణా, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్.. ఇలా అందరూ అలా జట్టులోకి వచ్చిన వాళ్లే. కాబట్టి శ్రేయస్ అయ్యర్ కూడా ఆసియా కప్ టీ20 టోర్నీలో ఆడేందుకు అర్హుడు అవుతాడు.

ఇక ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తిలక్ వర్మను తప్పించినట్లయితే.. శ్రేయస్ అయ్యర్ మూడు లేదంటే నాలుగో స్థానంలో సరిగ్గా ఫిట్ అవుతాడు. ఒకవేళ శ్రేయస్‌ను ఐదో స్థానంలో ఆడిస్తే.. టీ20 క్రికెట్‌లో అది లోయర్ ఆర్డర్ లాంటిదే" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

**ఐపీఎల్‌లో ధనాధన్.. ఫటాఫట్**

కాగా ఐపీఎల్-2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా జట్టుకు టైటిల్ అందించిన శ్రేయస్ అయ్యర్‌ను.. మెగా వేలానికి ముందు ఆ ఫ్రాంఛైజీ వదులుకుంది. ఈ క్రమంలో ఈ ముంబై బ్యాటర్ వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రికార్డు స్థాయిలో రూ. 26.75 కోట్లకు అయ్యర్‌ను కొనుగోలు చేసి



సారథిగా నియమించింది. ఇక ఈ సీజన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన శ్రేయస్ అయ్యర్ ఇటు బ్యాటర్‌గా.. అటు కెప్టెన్‌గా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 17 మ్యాచ్‌లలో కలిపి 604 పరుగులు చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. పంజాబ్‌ను ఫైనల్‌కు చేర్చాడు. అయితే, టైటిల్ పోరులో ఆర్సీబీ చేతిలో ఆరు పరుగుల తేడాతో ఓడటంతో శ్రేయస్, పంజాబ్‌కు భంగపాటు తప్పలేదు.

క్రీడా వాయిస్

## బట్లర్, క్లాసెన్ విధ్వంసం.. హ్యాట్రిక్ తీసిన యువ బౌలర్



ద హండ్రెడ్ లీగ్-2025లో మాంచెస్టర్ ఒరిజినల్స్ రెండో విజయం నమోదు చేసింది. నిన్న (ఆగస్ట్ 17) నార్దర్న్ సూపర్ ఛార్జర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 57 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో మాంచెస్టర్ ఆటగాళ్లు జోస్ బట్లర్, హెన్రిచ్ క్లాసెన్, రచిన్ రవీంద్ర ధనాధన్ ఇన్నింగ్స్‌లు ఆడారు. బట్లర్ (45 బంతుల్లో 64 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 4 సిక్సర్లు), క్లాసెన్ (25 బంతుల్లో 50 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు అర్ధ సెంచరీలు సాధించగా.. రచిన్ రవీంద్ర (14 బంతుల్లో 31బీ 6 ఫోర్లు) బౌండరీల వర్షం కురిపించాడు. వీరి ధాటికి తొలుత బ్యాటింగ్ చేసిన మాంచెస్టర్ నిర్ణీత 100 బంతుల్లో 3 వికెట్ల నష్టానికి 171 పరుగుల భారీ స్కోర్ చేసింది. మాంచెస్టర్ ఇన్నింగ్స్‌లో మరో విధ్వంసకర ఆటగాడు ఫిల్ సాల్ట్ (9) నిరుత్సాహపరచగా.. మెక్‌కిన్నీ 11 పరుగులు చేశాడు. సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో మాథ్యూ పాట్స్ 2, మిచెల్ సాంట్నర్ ఓ వికెట్ పడగొట్టారు.


**బేకర్ హ్యాట్రిక్**

అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన సూపర్ ఛార్జర్స్.. మాంచెస్టర్ బౌలర్ల ధాటికి 87 బంతుల్లో 114 పరుగులకే కుప్పకూలింది. సోన్నీ బేకర్ హ్యాట్రిక్ వికెట్లతో చెలరేగి మాంచెస్టర్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. బేకర్ వరుస (రెండు ఓవర్లలో) బంతుల్లో డేవిడ్ మలాన్, టామ్ లాస్, జేకబ్ డఫీలను ఔట్ చేశాడు. మరో పేసర్ జోష్ టంగ్ కూడా 3 వికెట్లతో రాణించాడు. రచిన్ రవీంద్ర, నూర్ అహ్మద్ తలో 2 వికెట్లు తీసి సూపర్ ఛార్జర్స్ ఇన్నింగ్స్‌ను మట్టుబెట్టారు. సూపర్? ఛార్జర్స్ తరఫున డేవిడ్ మిల్లర్ (38) టాప్ స్కోరర్‌గా కాగా.. జాక్ క్రాలే (16), డేవిడ్ మలాన్ (19), హ్యారీ బ్రూక్ (11), మిచెల్ సాంట్నర్ (12) రెండంకెల స్కోర్లు చేశారు.



# వేరే ఏదైనా పని చూసుకోండిరా బాబు

సోషల్ మీడియా వల్ల ఎంత ఉపయోగం ఉందో అంతే అనర్థాలు కూడా ఉన్నాయి. చాలామంది అదేపనిగా నెగిటివ్ కామెంట్స్ పెడుతుంటారు. విపరీతంగా ట్రోల్స్ చేస్తుంటారు. సెలబ్రిటీలు వీటి బారిన ఎక్కువగా పడుతుంటారు. కొందరు వీటిని లైట్ తీసుకుంటే మరికొందరు మాత్రం ఘాటుగా స్పందిస్తుంటారు. ఇప్పుడు అలానే 'మన్మథుడు' హీరోయిన్ కూడా బ్యాడ్ కామెంట్స్ పెట్టేవాళ్లకు అదిరిపోయే రిప్లై ఇచ్చింది. 'ఇద్దరు పిల్లల తల్లివి, కాస్త పద్ధతిగా ప్రవర్తించు.. 20 ఏళ్ల పిల్లవేం కాదు నువ్వు.. సర్జరీ చేసుకోకముందే బాగుండేదానివి, ఇప్పుడు బక్కపలుచగా ఉన్నావ్. ఇలాంటి కామెంట్స్ పెట్టే బదులు వేరే ఏదైనా పని చూసుకోండి. ఎందుకంటే వీటి వల్ల మీరు ఎలాంటి వాళ్లో అర్థమవుతోంది. అవును నాకు ముడతలు ఉన్నాయి. ఇప్పటివరకు సర్జరీలు చేసుకోలేదు. ఫిల్లర్స్ కూడా పెట్టించుకోలేదు. బొద్దుగా ఉన్నప్పుడు నాకే ఇబ్బందిగా అనిపించేది. ఇప్పుడు ఓకే కదా? జీవితంలో ఏం చేయడానికైనా టైమ్ అంటూ లేదు. కలలు కనండి. మీకు సంతోషాన్ని కలిగించే పని మాత్రమే చేయండి' అని అన్షు తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. యూకేలో పుట్టి పెరిగిన అన్షు.. 15 ఏళ్లకే ఇండస్ట్రీకి వచ్చింది. నాగార్జున 'మన్మథుడు' సినిమాతో పరిచయమైంది. తొలి మూవీతో హిట్ కొట్టింది. కానీ తర్వాత చేసిన రాఘవేంద్ర, మిస్సమ్మ చిత్రాలు ఫెయిలవడంతో తిరిగి యూకే వెళ్లిపోయింది. సైకాలజీలో మాస్టర్స్ చేసి సొంతంగా క్లినిక్ పెట్టుకుంది. 2011లో 24 ఏళ్ల వయసులోనే సచిన్ సాగర్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వీళ్లకు ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. అయితే చాన్నాళ్ల తర్వాత తెలుగులో 'మజాకా' మూవీతో అన్షు రీఎంట్రీ ఇచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అన్షు రీఎంట్రీ సినిమా రిలీజ్ కాగా హిట్ కాలేదు. దీంతో ఈమె తిరిగి యూకే వెళ్లిపోయింది. అయితే గత కొన్నిరోజులుగా తన ఇన్ స్టా పోస్టుల్లో వస్తున్న నెగిటివ్ కామెంట్స్‌పై ఇప్పుడు సెటైరికల్‌గా స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.



గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి

సినీ వాయిస్ CINEMA



# థియేటర్స్‌లో ఉండగానే ఓటీటీలోకి..!

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన లేటెస్ట్ మూవీ కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అభిమానుల అంచనాలను అందుకోలేకపోయింది. కూలీ సినిమాలో సూపర్ స్టార్ తో పాటు అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సత్య రాజ్, అమీర్ ఖాన్, సౌబిన్ ఇలా చాలా మంది నటించారు. ఆగస్టు 14న కూలీ సినిమా విడుదలైంది. విడుదలకు ముందు ఈ సినిమా భారీ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ దగ్గర నుంచి టీజర్, ట్రైలర్ సినిమా పై అంచనాలు భారీగా పెంచేసింది. కానీ సినిమా విడుదలైన తర్వాత మాత్రం కూలీ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. సినిమాలో సూపర్ స్టార్ అదరగొట్టినా కూడా కూలీ సినిమా ప్రేక్షకులను అంతగా మెప్పించలేకపోయింది. ఇక కూలీ సినిమా ఇప్పటికే భారీగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఈ సినిమా రూ. 200కోట్లవరకు వసూళ్లు రాబట్టింది. ఇక కూలీ సినిమా రిలీజ్ రోజే ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన వార్ 2 సినిమా విడుదలైంది. దాంతో రెండు సినిమాల మధ్య క్లాష్ వచ్చింది కానీ ఆ సినిమా కూడా మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే కూలీ సినిమా ఓటీటీ డీల్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. త్వరలోనే కూలీ సినిమాను ఓటీటీలో రిలీజ్ చేయనున్నారని తెలుస్తుంది. ఇక కూలీ సినిమా ఓటీటీ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తుంది. అలాగే కూలీ సినిమాను సెప్టెంబర్ 27న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. అయితే హిందీ వర్షన్ మాత్రం రిలీజ్ కు లేట్ అవుతుందని తెలుస్తుంది.సినిమా ఓటీటీలో విడుదలైన వారం రోజుల తర్వాత కూలీ హిందీ వర్షన్ ను విడుదల చేయనున్నారట. త్వరలోనే దీని పై క్లారిటీ రానుందని తెలుస్తుంది. ఓటీటీ రిలీజ్ కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇక కూలీ సినిమా కలెక్షన్స్ పరంగా కుమ్మేస్తుంది. తొలి రోజే దాదాపు రూ. 151 కోట్ల గ్రాస్ రాబట్టి కోలీవుడ్ ఇండస్ట్రీ రికార్డుగా నిలిచింది.



# థియేటర్స్ షేక్ అవ్వాల్సిందే..!

## అల్లు అర్జున్ సినిమాలో స్టార్ హీరోయిన్ పవర్ ఫుల్ పాత్ర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలతో దూసుకుపోతున్నాడు. మొన్నటివరకు టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకడైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. సుకుమార్ డైరెక్షన్ లో అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా అంచనాలను మించి సంచలన విజయం సాధించింది. పాన్ ఇండియా రేంజ్ లో విడుదలైన అన్ని భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. బన్నీ ఊర మాస్ అవతార్ లో అదరగొట్టారు. అల్లు అర్జున్ నటనకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. ఇక ఆతర్వాత విడుదలైన పుష్ప 2 సినిమా కూడా భారీ విజయాన్ని అందుకుంది. పుష్ప 2 సినిమా ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియాట్ చేసింది. ఇక ఇప్పుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. మొన్నామధ్య అట్లీ సినిమా కు సంబంధించిన ఓ వీడియో వదిలారు. ఆ వీడియోలో అల్లు అర్జున్ అట్లీ కలిసి హాలీవుడ్ మేకర్స్ ను కలవడం.. వీఎఫ్ఎక్స్ టీమ్ తో మాట్లాడటం చూపించారు. సినిమా హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని ముఖ్యంగా సూపర్ హీరోల కాన్సెప్ట్ తో మూవీ ఉంటుందని ఓ వీడియో ద్వారా చెప్పకనే చెప్పారు మేకర్స్. దాంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఈ సినిమా పై ఇప్పటికే చాలా రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారని అంటున్నారు. అంతే కాదు అల్లు అర్జున్ కు జోడిగా దీపికా పదుకొనె హీరోయిన్ గా నటిస్తుంది.ఈ అమ్మడితో పాటు మరో ముగ్గురు హీరోయిన్స్ కూడా ఉంటారని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ సినిమాలో రమ్యకృష్ణ కూడా నటిస్తున్నారని ఇప్పుడు ఫిలిమ్ సర్కిల్స్ లో వార్త చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే రమ్యకృష్ణ చాలా మంది హీరోల సినిమాల్లో సహాయక పాత్రల్లో నటించి మెప్పించారు. అలాగే బాహుబలి సినిమాతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారని ఇన్ సైడ్ టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com